జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | గురువారం 12 నవంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 131 | పేజీలు : 8 | వెల : 1/-

RNI NO.APTEL/2010/36516

WANTED



గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, విద్యాసంవర్ధ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ


Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com

కొత్త ఇన్‌చార్జ్‌పై కాంగ్రెస్ కసరత్తు

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ నుంచి అభిప్రాయాలు తీసుకున్న రాహుల్‌గాంధీ

రాష్ట్రంలో గతంలో పనిచేసిన రోహిత్ చౌదరి, విశ్వనాథన్, విష్ణునాథ్‌లతో చర్చలు

సీనియర్ నేతను రాష్ట్రానికి పంపాలని యోచన.. రాహుల్ అమెరికా పర్యటన తర్వాతే నిర్ణయం



న్యూఢిల్లీ

తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల పర్యవేక్షణకు కొత్త ఇన్‌చార్జ్‌ను నియమించేందుకు పార్టీ అధిష్టానం కసరత్తు ముమ్మరం చేసింది. ఈ బాధ్యతలను ఎవరికి అప్పగించాలన్న దానిపై అధిష్టానం వివిధ కోణాల్లో పరిశీలిస్తోంది. కొత్త ఇన్‌చార్జ్ నియామకంపై రాష్ట్ర నేతలతోపాటు గతంలో తెలంగాణలో పనిచేసిన ఏఐసీసీ స్థాయి నేతల అనుభవాలను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నట్టు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మంగళవారం టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కలిసినప్పుడు రాష్ట్ర పరిస్థితులపై అభిప్రాయాలు తీసుకున్నట్టు సమాచారం. గతంలో రాష్ట్ర వ్యవహారాలు పర్యవేక్షించిన రోహిత్‌చౌదరి, విశ్వనాథన్, విష్ణునాథ్, మన్సూర్ అలీఖాన్ వంటి నేతల అభిప్రాయాలను సైతం రాహుల్, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలుసుకున్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, నాయకుల మధ్య సమీకరణాలు, పార్టీ సంస్థాగత బలాబలాలు, ప్రభుత్వంతో సమన్వయం వంటి అంశాలపై సమగ్రంగా ఆరా తీస్తున్నట్టు సమాచారం. కొత్త ఇన్‌చార్జ్ నియామకంలో గత అనుభవాలు కీలకంగా మారాయి. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాలను గతంలో దీపాదాస్ మున్షీ పర్యవేక్షించిన సమయంలో పార్టీ సీనియర్లను సంప్రదించకుండానే కొన్ని నిర్ణయాలు తీసుకున్నారంటూ అధిష్టానానికి ఫిర్యాదులు వెళ్లాయి. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక విషయంలోనూ అభిప్రాయ భేదాలు తలెత్తాయి. ఆ తర్వాత దీపాదాస్ మున్షీ స్థానంలో మీనాక్షి నటరాజన్‌కు బాధ్యతలు అప్పగించారు. ఆమె పార్టీ వ్యవహారాలను క్రుమశిక్షణతో నడిపించేందుకు ప్రాధాన్యం ఇచ్చారు. అయితే, ఆమె విధానాలు, వ్యవహారశైలి రాష్ట్రంలోని కొందరు నాయకులకు అంతగా నచ్చలేదన్న అభిప్రాయాలు వ్యక్తముయ్యాయి. పార్టీ నేతలందరినీ కలుపుకొని వెళ్లడం, రాజుకీయ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం వంటి అంశాల్లో విఫలమయ్యారన్న చర్చ జరిగింది. ప్రస్తుతం మీనాక్షి నటరాజన్ ఉన్నత చదువుల కోసం లండన్ వెళ్లనున్న నేపథ్యంలో కొత్త ఇన్‌చార్జ్ నియామకం అనివార్యమైంది. ఆమె స్థానంలో ఎవరిని నియమించాలన్న దానిపై సెప్టెంబర్ నుంచే పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

సీనియర్ నేతకే పగ్గాలు ?

అప్పట్లో ముకుల్ వాస్నిక్, డాక్టర్ చెల్లా కుమార్, పీవీ మోహన్, దిగ్విజయ్‌సింగ్, భూపేశ్ బఘేల్, అశోక్ గెహ్లోట్ వంటి సీనియర్ నేతల పేర్లు పరిశీలనలో ఉన్నట్టు వార్తలొచ్చాయి. రాష్ట్ర రాజకీయాలపై అవగాహన ఉండటంతోపాటు, ఢిల్లీ నాయకత్వంతో సన్నిహిత సంబంధాలు కలిగిన నేతకు బాధ్యతలు అప్పగిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని హైకమాండ్ భావిస్తున్నట్టు సమాచారం. రాష్ట్రంలో పాత, కొత్తతోపాటు సీనియర్ నాయకుల మధ్య సమన్వయం సాధించగలిగే నేత కోసం అధిష్టానం అన్వేషిస్తున్నట్టు తెలుస్తోంది.

ప్రస్తుతం రాష్ట్ర పార్టీలో అంతర్గత విభేదాలు, నాయకుల మధ్య ఆధిపత్య పోరు, పదవుల పంపకాలు వంటి అంశాలు ఎప్పటికప్పుడు తెరపైకి వస్తున్నాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతల మధ్య సమన్వయం కుదర్చడం కూడా కొత్త ఇన్‌చార్జ్ ముందున్న ప్రధాన బాధ్యత కానుంది. ఈ నెల 16 నుంచి రాహుల్‌గాంధీ అమెరికా పర్యటనకు వెళుతున్నారు. ఆయన తిరిగొచ్చాక కొత్త ఇన్‌చార్జ్‌పై స్పష్టత వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికే వివిధ స్థాయిల్లో అభిప్రాయాలు సేకరిస్తున్న అధిష్టానం, అందరి సూచనలను బేరీజు వేసుకొని తుది నిర్ణయం తీసుకోనుంది.

రైతుల భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి...

భూ రీసర్వేను పకడ్బందీగా నిర్వహించాలి.!

సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



ఇబ్రహీంపట్నం నవంబర్ 11 ప్రజాజ్యోతి: భూ రీసర్వే ప్రక్రియలో ప్రతి రైతుకు సంబంధించిన భూములను క్షేత్రస్థాయిలో కచ్చితంగా గుర్తించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలం రాందాస్‌పల్లి గ్రామంలో చేపట్టిన భూ రీసర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహణ తీరును, రైతుల భూముల హద్దుల గుర్తింపు ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి రైతుకు చెందిన భూమి సరిహద్దులను స్పష్టంగా నిర్ధారించి, భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

మెత్కుపల్లిలో జీవో 111 ఉల్లంఘనల ఆరోపణలు



వార్తలు రాసినా మాకు భయం లేదు.. ముడుపులు అందరికీ ముట్టాయి అంటూ వ్యాఖ్యలు

అక్రమ నిర్మాణాలపై అధికారుల మౌనం ఎందుకు?

విచారణ చేపట్టాలని స్థానికుల డిమాండ్

పల్లెల రూపురేఖలు మారుస్తాం!



అభివృద్ధే అజెండా.. గ్రామాల ప్రగతే లక్ష్యం

గుండాలకు రూ.36 లక్షల అభివృద్ధి వరాలు

మూడు పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే కాలే యాదయ



అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్

అనర్హులకు మంజూరు చేస్తే విజిలెన్స్ కేసులు

పారదర్శకంగా పింఛన్ల మంజూరు ప్రక్రియ చేపట్టాలి

భూగర్భ జలాల పెంపునకు నీటి సంరక్షణ పనులు చేపట్టాలి

కలెక్టర్ దీపక్ తివారీ

సదర్ ఉత్సవాలు యాదవుల ఐక్యతకు ప్రతీకలు

సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి – గ్యారల శ్రీనివాస్ గౌడ్

తిమ్మాయిగూడెంలో ఘనంగా సదర్ సయ్యాట ఉత్సవాలు

అబ్దుల్లాపూర్ మెట్టు/ నవంబర్ 11 (ప్రజాజ్యోతి): యాదవ సోదరుల ఐక్యతకు, ఆత్మీయతకు, సోదరభావానికి సదర్ సమ్మేళనాలు ప్రతీకగా నిలుస్తాయని జీఎస్ సేవా సమితి చైర్మన్, పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ గ్యారల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కుంట్లూర్ డివిజన్ పరిధిలోని తిమ్మాయిగూడెం గ్రామంలో యాదవ సోదరులు సంప్రదాయబద్ధంగా నిర్వహించిన సదర్ సయ్యాట ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా మల్‌రెడ్డి అభిషేక్ రెడ్డితో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్యారల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. సదర్ ఉత్సవాలు కేవలం వేడుకలు మాత్రమే కాదని, యాదవుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, ఐకమత్యానికి ప్రతిబింబమని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ గొప్ప సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇలాంటి ఉత్సవాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు యువతలో మన సంస్కృతి పట్ల గౌరవభావాన్ని కలిగిస్తాయని తెలిపారు. సదర్ ఉత్సవాలను ఎంతో వైభవంగా, ఉత్సాహంగా నిర్వహించిన తిమ్మాయిగూడెం గ్రామ యాదవ సోదరులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. యాదవ సోదరులందరూ ఐకమత్యంతో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యాదవ సోదరులకు సదర్ ఉత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎస్ సేవా సమితి చైర్మన్ గ్యారల శ్రీనివాస్ గౌడ్, బాటసింగారం బ్యాంక్ చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి, కుంట్లూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమగోని భాస్కర్ గౌడ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, యువకులు, పలువురు నాయకులు, యాదవ



సోదరులు పాల్గొన్నారు.

జాతీయ విద్యా దినోత్సవ అవగాహన కార్యక్రమం

తాడి బోయిన రామస్వామి

శేరిలింగంపల్లి,నవంబర్ 11 (ప్రజాజ్యోతి): జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తగూడ పరిధిలో గల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా స్వతంత్ర భారతావని తొలి విద్యా శాఖామాత్యులు భారతరత్న అబుల్ కలామ్ ఆజాద్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.పవన్ కుమార్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ అండ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ విభాగం ఆచార్య తాళ్ళ సుమాలిని గారు విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...దేశంలో గుణాత్మక విద్యకు మార్గదర్శిగా నిలచి విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి అబుల్ కలామ్ ఆజాద్ అని కొనియాడారు.ఆజాద్ స్వాతంత్ర్య పోరాటంలో 10 సంవత్సరాలు కారాగార శిక్ష అనుభవించారు. అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేశారు. ఆజాద్ పండితుడు, కవి, సంపాదకుడు,గొప్ప రాజనీతిజ్ఞుడు అని కొనియాడారు.ఆయన బహు భాషా కోవిదుడు అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ,హిందీ, పర్షియన్, బెంగాలీ భాషల్లో నిష్ణాతులు.. ఆయన



స్వాతంత్ర్యానంతరం కేంద్ర ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యా శాఖామాత్యులుగా కొనసాగి విద్యా సంస్కరణలకు విశేష కృషి చేశారు. భారతదేశం అభివృద్ధి చెందాలంటే విద్యలో ప్రగతి సాధించాలని భావించి 1948లో ప్రాథమిక, ఉన్నత విద్యకు అలాగే 1952 వ సంవత్సరంలో సెకండరీ విద్యకోసం ప్రత్యేక కమీషన్ లు ఏర్పాటు చేశారు. నేటి విద్యా విధానంలో అనేక మార్పులు చోటుచేసు కుంటున్నాయి. అంతర్జాతీయంగా అంతర్జాలం అభివృద్ధి చెందిన ప్రస్తుత తరుణంలో ప్రపంచమే ఒక కుగ్రామంగా మారింది.విద్యా విధానంలో వస్తున్న నూతన సాంకేతికతను ఆకళింపు చేసుకుని ప్రపంచ స్థాయి విద్యార్థులతో ధీటుగా మన విద్యార్థులు కూడా రాణించాలంటే కృషి, పట్టుదల,ఏకాగ్రతలతో పాటు విలువలతో కూడిన గుణాత్మక విద్యను అందిపుచ్చుకోవాలి. నేటి విద్యార్థులు అంతర్జాలానికి ఆకర్షితులై



వారి విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారు. అవసరమైనంత వరకే అంతర్జాలాన్ని ఉపయోగించుకోవాలి అని సూచించారు.చెడు అలవాట్లకు అంటే ధూమపానం, మద్యపానము, మాదక ద్రవ్యాలు వినియోగం వంటి వాటికి దూరంగా ఉండాలి. పౌష్టికాహారం తీసుకుంటూ నిత్యం వ్యాయామం,ధ్యానం ఆచరించి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి.నిత్యం పుస్తక పఠనం చేయాలి. చక్కని చేతి వ్రాత కలిగి ఉండాలి. అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకొని దేశాభివృద్ధికి పాటుపడటంతో పాటు సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేయడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోషియేషన్ సభ్యులు శివరామకృష్ణ, ఉపాధ్యాయులు రామేశ్వరరెడ్డి,ప్రభాస్ కుమార్, మధు, జాఫర్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో చర్చలు

క్షేత్రస్థాయిలో కాలనీల్లో పర్యటన

సమస్యల పరిష్కారానికి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు

ఉప్పల్,నవంబర్ 11, (ప్రజాజ్యోతి): ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటికి తక్షణ పరిష్కారం చూపించడమే లక్ష్యంగా నిన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాప్రా మున్సిపల్ కార్యాలయంలో ఎం ఎం సి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఉప్పల్, నాచారం, కాప్రా డీసీలు ఆనంద్, నిత్యానంద్, రవీందర్ సాగర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు, పెండింగ్ అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, టౌన్ ప్లానింగ్, దోమల నివారణ, ఫుడ్ సేఫ్టీ తదితర అంశాలపై ఎమ్మెల్యే అధికారులతో సమగ్రంగా చర్చించారు.

ఈ సందర్భంగా వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశమై వారి ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీల్లో రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, వర్షపు నీటి కాలువలు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, దోమల బెడద తదితర సమస్యలను ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమీక్షా సమావేశం అనంతరం ఎమ్మెల్యే



బండారి లక్ష్మారెడ్డి కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో కలిసి ఆయా కాలనీల్లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. స్వయంగా సమస్యలు పరిశీలించి, స్థానికుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో తక్షణమే చేపట్టాల్సిన పనులను గుర్తించి, సంబంధిత అధికారులకు అక్కడికక్కడే తగిన సూచనలు చేశారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదుపై అధికారులు బాధ్యతాయుతంగా స్పందించాలని, సమస్యలను కేవలం కార్యాలయాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కరించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మంజూరైన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, పెండింగ్ పనులపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక



సదుపాయాలు కల్పించడం, ప్రతి కాలనీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ, అధికారులను క్షేత్రస్థాయికి తీసుకెళ్లి పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నామని, ఉప్పల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీ ఆనంద్ ఈ ఈ రమేష్ బాబు హైడ్రా అధికారులు ,ఏ ఈ శ్వేత ఎస్ డి పి అధికారులు వాటర్ వర్క్ మేనేజర్ రవీందర్ వినీల్ తదితరులు పాల్గొన్నారు

భారతదేశంలో అత్యుత్తమ హోమ్ ఇంటర్నెట్ ప్రొవైడర్‌గా ఎయిర్‌టెల్

మొత్తం ఐదు ఓవరాల్ ఎక్స్‌పీరియన్స్ అవార్డులను కైవసం చేసుకున్న ఎయిర్‌టెల్: ఓపెన్‌సిగ్నల్

శేరిలింగంపల్లి, నవంబర్ 11 (ప్రజాజ్యోతి): భారతదేశంలో ఫిక్స్‌డ్ బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారుల అనుభవంపై ఓపెన్‌సిగ్నల్ నేడు తన తాజా నివేదికను విడుదల చేసింది. ఈ నివేదికలో విశ్వసనీయత, స్థిరమైన నాణ్యత, డౌన్‌లోడ్ వేగం,అప్‌లోడ్ వేగం,వీడియో అనుభవం వంటి ఐదు కీలక అంశాల్లో ఎయిర్‌టెల్, బీఎస్ఎన్ఎల్, జియో సేవలను పోల్చి విశ్లేషించింది. ముఖ్యాంశాలు...భారతదేశంలో అత్యుత్తమ హోమ్ ఇంటర్నెట్ ప్రొవైడర్‌గా ఎయిర్‌టెల్ గుర్తింపు పొందింది. విశ్వసనీయత, స్థిరమైన నాణ్యత, డౌన్‌లోడ్ వేగం, అప్‌లోడ్ వేగం, వీడియో అనుభవం వంటి మొత్తం ఐదు విభాగాల్లోనూ ఓవరాల్ ఎక్స్‌పీరియన్స్ అవార్డులను ఎయిర్‌టెల్ సొంతం చేసుకుంది. ఓవరాల్ విశ్వసనీయతలో జియోతో పోలిస్తే ఎయిర్‌టెల్ 15 శాతం, మొత్తం వేగాల్లో 26--27 శాతం ఆధిక్యాన్ని నమోదు చేసింది. 100--1,000 స్కేల్‌పై విశ్వసనీయత విభాగంలో ఎయిర్‌టెల్ 486 పాయింట్లు సాధించగా, జియో 423 పాయింట్లు సాధించింది. దీంతో 63 పాయింట్ల వ్యత్యాసం నమోదైంది.వేగాల విభాగంలో బీఎస్ఎన్ఎల్ రెండో స్థానంలో నిలిచింది. డౌన్‌లోడ్ వేగంలో ఎయిర్‌టెల్ కంటే కేవలం 0.5 ఎంబిపిఎస్,అప్‌లోడ్ వేగంలో 0.8 ఎంబిపిఎస్ వెనుకబడి ఉంది.బెస్ట్ ఫిక్స్‌డ్ వైర్‌లెస్ హోమ్



ఇంటర్నెట్ ప్రొవైడర్‌గా కూడా ఎయిర్‌టెల్ నిలిచింది. ఈ విభాగంలోని మొత్తం ఐదు అవార్డులను ఎయిర్‌టెల్ కైవసం చేసుకుంది. ఎయిర్‌టెల్ 32.4 ఎంబిపిఎస్ డౌన్‌లోడ్ వేగం, 20.7 ఎంబిపిఎస్ అప్‌లోడ్ వేగాన్ని నమోదు చేసింది.జియో సాధించిన 25.7 ఎంబిపిఎస్, డౌన్‌లోడ్, 17.1 ఎంబిపిఎస్ అప్‌లోడ్ వేగంతో పోలిస్తే ఎయిర్‌టెల్ వరుసగా 6.7 ఎం.బిపిఎస్, 3.6 ఎంబిపిఎస్ ఆధిక్యాన్ని సాధించింది.

ఎఫ్ డబ్ల్యూ ఏ సేవల స్థిరత్వం, విశ్వసనీయతలోనూ ఎయిర్‌టెల్ జియోపై ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఎయిర్‌టెల్ నిర్వహించిన పరీక్షల్లో దాదాపు మూడింట రెండొంతుల పరీక్షలు స్థిరమైన నాణ్యత ప్రమాణాలను



అందుకున్నాయి.ఈ శాతం 66.2గా నమోదైంది. జియో విషయంలో ఇది 55.0 శాతంగా ఉంది. అంటే 11.2 శాతం పాయింట్ల వ్యత్యాసం నమోదైంది. ఎఫ్ డబ్ల్యూ ఏ విశ్వసనీయత విభాగంలో ఎయిర్‌టెల్ 450 పాయింట్లు సాధించగా,జియో 382 పాయింట్లు సాధించింది. దీంతో జియో కంటే ఎయిర్‌టెల్ 68 పాయింట్లు (18 శాతం) ఆధిక్యాన్ని నమోదు చేసింది.

రామంతాపూర్ పెద్ద చెరువు అభివృద్ధి పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

పనుల నాణ్యతలో రాజీ పడొద్దు, నిర్దేశించిన గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి, అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు





ఉప్పల్,నవంబర్ 11, (ప్రజాజ్యోతి): రామంతాపూర్ పెద్ద చెరువు వద్ద కొనసాగుతున్న అభివృద్ధి, సుందరీకరణ పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, ఇప్పటివరకు పూర్తయిన పనులు, ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువు పరిసర ప్రాంతాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడంతో పాటు, ప్రజలకుఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా పనులు చేపట్టాలని సూచించారు. చెరువు పరిరక్షణ,పర్యావరణ సమతుల్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమం లో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంతో మల్‌రెడ్డి రంగారెడ్డి భేటీ...

నియోజకవర్గ అభివృద్ధి, నిధుల అంశంపై చర్చ...

సానుకూలంగా స్పందించిన రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క...



ఇబ్రహీంపట్నం నవంబర్ 11 ప్రజాజ్యోతి: ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో భేటీ అయ్యారు. సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రితో సమావేశమైన మల్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. రెండున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల అమలును వివరించారు. పూర్తైన రోడ్లు, పెండింగ్‌లో ఉన్న నిర్మాణాల గురించి వారి దృష్టికి తీసుకెళ్లారు. పేదల స్వప్నం సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రెండో విడత ఎంపిక, తదితర అంశాలపై సీఎంతో మాట్లాడారు. అనంతరం, ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రితో సమావేశమైన మల్‌రెడ్డి రంగారెడ్డి, నిధుల మంజూరు గురించి చర్చించారు. రాష్ట్రంలోనే అభివృద్ధిలో ఇబ్రహీంపట్నం అగ్రగామిగా నిలుస్తున్న తరుణంలో నిధుల విషయంలో మరింత సహకరించాలని డిప్యూటీ సీఎంని ఆయన కోరారు. ఈ మేరకు భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు.

ట్రస్మా రంగారెడ్డి జిల్లా నూతన కమిటీ ఎన్నిక --- ---జిల్లా అధ్యక్షులుగా ఆమనగల్లు చుక్క అల్లాజి గౌడ్

ప్రజా జ్యోతి ఆమనగల్లు నవంబర్ 11 ::- తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి, రాష్ట్ర సలహాదారు తల్లోజు వెంకటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొడ్డు జోసెఫ్ సమక్షంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను ఏకతాటిపైకి తీసుకువస్తూ విద్యారంగ అభివృద్ధికి, పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేసే లక్ష్యంతో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షుడిగా ఆమనగల్లులోని లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్ నిర్వాహకులు చుక్క అల్లాజీ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నందిగామ మండలంలోని శ్రీ వికాస్ హైస్కూల్ నిర్వాహకులు సి. కృష్ణ యాదవ్, కోశాధికారిగా కేతంపేట మండలంలోని ఆదర్శ విద్యాలయం నిర్వాహకులు బండ్యాల వెంకట్ రెడ్డి నియమితులయ్యారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా మాడ్గుల్ మండలంలోని నవోదయ విద్యాలయం నిర్వాహకులు ఉడుతల శ్రీనివాస్ గౌడ్, జిల్లా జాయింట్ సెక్రటరీగా తలకొండపల్లి మండలంలోని అక్షర హైస్కూల్ నిర్వాహకులు గంగుల శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. అదేవిధంగా రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఆమనగల్లు మండలంలోని అరబిందో హైస్కూల్ నిర్వాహకులు నల్లబోలు సుధీర్ రెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా రిషి టాలెంట్ స్కూల్ నిర్వాహకులు అవ్వారి నిరంజన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సెయింట్ జోన్స్ కాన్సెప్ట్ స్కూల్ నిర్వాహకులు అబ్బిమల్ల శ్రీరామ్ ఎంపికయ్యారు.



షాద్‌నగర్‌లో కేఎఫ్‌సీ రెస్టారెంట్ ప్రారంభం..

రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి

హాజరైన సీనియర్ జర్నలిస్టు కేపీ, రాఘవేందర్ గౌడ్, మధు సుధన్ గౌడ్





షాద్ నగర్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని మహబూబ్‌నగర్ రోడ్డులో సీడీ తాండ ఉపసర్పంచ్ మూడావత్ రవీందర్ నూతనంగా ఏర్పాటు చేసిన ప్రముఖ కేఎఫ్‌సీ రెస్టారెంట్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్ ముదిరాజ్, సీనియర్ జర్నలిస్ట్ కేపీ ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి రెస్టారెంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. షాద్‌నగర్ పట్టణం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, ప్రముఖ సంస్థలు, నూతన వ్యాపార కేంద్రాలు పట్టణంలో ఏర్పాటు కావడం సంతోషకరమన్నారు. ఇలాంటి వ్యాపార సంస్థల ఏర్పాటుతో పట్టణానికి మరింత గుర్తింపు లభించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. వ్యాపార రంగం విస్తరించడం వల్ల ప్రజలకు నాణ్యమైన సేవలు అందుబాటులోకి వస్తాయని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆకాంక్షించారు. సీనియర్ జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ.. ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో సమయాన్ని ఆదా చేసుకుంటూ త్వరగా ఆహారం తీసుకోవాలనుకునే వారికి కేఎఫ్‌సీ వంటి ప్రముఖ ఆహార సంస్థలు అందుబాటులో ఉండటం సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా చికెన్ వంటకాలను ఇష్టపడే వారికి కేఎఫ్‌సీ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని, ప్రపంచవ్యాప్తంగా ఈ సంస్థకు మంచి గుర్తింపు ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంచనపల్లి శివశంకర్ గౌడ్, జర్నలిస్టులు కేపీ,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, కొత్తూరు జర్నలిస్టు మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్లు రాజు నాయక్, సీ. పెంటయ్య, కొప్పునూరి ప్రవీణ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖదీర్,సీడీ తాండ గ్రామ సర్పంచ్ గబ్రు చౌహాన్, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్, నాయకులు సాదిక్, ముబారక్ అలీ ఖాన్,బాబు నాయక్, అమీర్,ఇసాక్,అందె శ్రీకాంత్, కత్తి చంద్రశేఖరప్ప, ప్రదీప్ ముదిరాజ్,నందిగామ మండల ఎస్టీ సేల్ అధ్యక్షుడు శ్రీను నాయక్,శంకర్ నాయక్,శాంతి శ్రీను నాయక్,తదితరులు, వ్యాపార ప్రముఖులు పాల్గొన్నారు.

రైతుల భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి...

భూ రీసర్వేను పకడ్బందీగా నిర్వహించాలి.!

సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి





ఇబ్రహీంపట్నం నవంబర్ 11 ప్రజాజ్యోతి: భూ రీసర్వే ప్రక్రియలో ప్రతి రైతుకు సంబంధించిన భూములను క్షేత్రస్థాయిలో కచ్చితంగా గుర్తించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలం రాందాస్‌పల్లి గ్రామంలో చేపట్టిన భూ రీసర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహణ తీరును, రైతుల భూముల హద్దుల గుర్తింపు ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి రైతుకు చెందిన భూమి సరిహద్దులను స్పష్టంగా నిర్ధారించి, భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సర్వే నిర్వహణకు కనీసం 24 గంటల ముందుగానే సంబంధిత గ్రామంలోని పట్టాదారులకు నోటీసులు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏ రోజు, ఏ సమయంలో, ఏ ప్రాంతంలో సర్వే నిర్వహించనున్నారనే వివరాలను ముందుగానే రైతులకు తెలియజేయాలని, నోటీసులు అందించిన వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు. సర్వేకు హాజరైన రైతులతో పాటు, నోటీసులు అందించినప్పటికీ హాజరుకాని పట్టాదారుల వివరాలను కూడా నమోదు చేయాలన్నారు.

రైతుల భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి...

సర్వే నంబర్ల ప్రాతిపదికన మాత్రమే కాకుండా రైతుల వారీగా భూములను గుర్తించి హద్దులు నిర్ధారించాలని తెలిపారు. ప్రతి రైతుకు చెందిన భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన చోట ఫ్లాగ్‌లు ఏర్పాటు చేసి, రైతులకు భూమి సరిహద్దులను ప్రత్యక్షంగా చూపిస్తూ వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని సూచించారు. సర్వే పూర్తయిన అనంతరం భూమి విస్తీర్ణం, సరిహద్దులు, ఇతర వివరాలను కచ్చితంగా నమోదు చేసి నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి సర్వే వివరాలకు, రెవెన్యూ రికార్డుల్లోని వివరాలకు మధ్య వ్యత్యాసాలు ఉంటే వాటిని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలన్నారు.

భూ రీసర్వే ప్రక్రియపై రైతులకు అవగాహన..

భూ రీసర్వే ప్రక్రియపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ సర్వేలో ప్రతి అంశాన్ని పారదర్శకంగా వివరించాలని కలెక్టర్ సూచించారు. రైతుల సమక్షంలోనే భూముల హద్దులను నిర్ధారించడం ద్వారా సర్వే ప్రక్రియపై వారిలో విశ్వాసం కల్పించాలన్నారు. సర్వే బృందాలు ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం గ్రామాలకు చేరుకుని, సంబంధిత రైతులకు ముందస్తు సమాచారం అందిస్తూ సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే నిర్వహణలో నిర్లక్ష్యం, తొందరపాటు నిర్ణయాలు, తప్పిదాలకు ఏమాత్రం తావులేకుండా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. భూ రీసర్వే విజయవంతంగా పూర్తయ్యేందుకు రైతులు, గ్రామస్థులు సర్వే బృందాలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రాంరెడ్డి, ఇబ్రహీంపట్నం తహశీల్దార్ సునీత, సర్వేయర్లు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల రూపురేఖలు మారుస్తాం!

అభివృద్ధే అజెండా.. గ్రామాల ప్రగతే లక్ష్యం

ఎమ్మెల్యే కాలే యాదయ్య

గుండాలకు రూ.36 లక్షల అభివృద్ధి వరాలు

మూడు పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే కాలే యాదయ







చేవెళ్ల, నవంబర్ 11(ప్రజా జ్యోతి): గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ పల్లెల రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. చేవెళ్ల మండలం గుండాల గ్రామంలో రూ.36 లక్షల నిధులతో చేపట్టిన మూడు అభివృద్ధి కార్యక్రమాలను బుధవారం ఆయన ప్రారంభించారు. సర్పంచ్ నక్క బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలతో గ్రామానికి కొత్త సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి.

మురుగు సమస్యకు మోక్షం!

గ్రామంలో ఏళ్లుగా ప్రజలను వేధిస్తున్న మురుగు నీటి సమస్యకు పరిష్కారం చూపేందుకు రూ.30 లక్షలతో భూగర్భ మురుగు కాలువ నిర్మించారు. దీనిని ఎమ్మెల్యే ప్రారంభించారు. దీంతో మురుగు నీటి నిల్వ సమస్య తగ్గి గ్రామంలో పారిశుధ్యం మెరుగుపడనుంది.

చీకటి వీధులకు వెలుగుల జల్లు!

రూ.6 లక్షలతో ఏర్పాటు చేసిన ఎత్తైన విద్యుత్ దీప స్తంభాలను ప్రారంభించారు. ప్రధాన వీధులు, కూడళ్లలో రాత్రివేళల్లో వెలుగులు నిండనున్నాయి. మహిళలు, వృద్ధులు, చిన్నారుల రాకపోకలకు సౌకర్యం కలగనుంది.

రేషన్ కోసం ఊరు దాటాల్సిన పనిలేదు!

గుండాల గ్రామానికి నూతనంగా చౌకధరల దుకాణం మంజూరైంది. ఎమ్మెల్యే కాలే యాదయ్య రేషన్ డీలర్ బట్టిగారి కృష్ణ సర్పంచ్ తో కలిసి ప్రారంభించారు. దీంతో గ్రామస్తులు రేషన్ సరుకుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామంలోనే నిత్యావసర సరుకులు పొందవచ్చు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, గ్రామాల ప్రగతికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, కౌన్సిలర్లు ధవల్గారి గోపాల్ రెడ్డి, పైండ్ల మధుసూదన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చాన్ పాషా, ఉప సర్పంచ్ నర్సింలు, పిఎసిఎస్ చైర్మన్ బిక్షపతి, మండల అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, కేసారం శ్రీనివాస్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనార్ధన్, పాండు యాదవ్, కుమార్ సెట్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గని, బుర్ల మహేష్, వార్డు సభ్యులు తలారి రాజు, మల్లేష్, లక్ష్మీ భాయ్, కొలను శ్రీకాంత్ రెడ్డి,చాకలి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ ప్రణతి,మాజీ ఉప సర్పంచ్ సంగీ బాల్ రాజు,కావలి శ్రీనివాస్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యుగంధర్ గౌడ్ పై పోలీస్ స్టేషన్లో ఎక్సైజ్ ఎస్ఐల ఫిర్యాదు



శేరిలింగంపల్లి,నవంబర్ 11 (ప్రజాజ్యోతి): ఎక్సైజ్ శాఖలో పనిచేసే ఎస్ఐలపై లంచాలు తీసుకుంటున్నారని ఎస్ఐలపై అసత్య ఆరోపణలు చేయడంపై మూకుమ్మడిగా ఫిర్యాదు.270 ఎస్సైలు ఎస్సైలు యుగేందర్ గౌడ్ పై ఫిర్యాదు చేశారు.బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ చేసిన అసత్య ఆరోపణలను ఖండిస్తు అబిడ్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన 2020 బ్యాచ్ ప్రొహిబిషన్ ఉ ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్లు హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఈ నెల 07-11-2026న బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్, తెలంగాణ ప్రొహిబిషన్ ఉ ఎక్సైజ్ కమిషనర్,2020 బ్యాచ్ ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్లపై చేసిన ఆరోపణలను సత్య దూరమని వారంతా ముక్తకంఠంతో ఖండించారు. వారి శిక్షణ కాలాన్ని చట్టవిరుద్ధంగా కుదించారని, కమిషనర్ ఒక్కో ఎస్సై నుండి రూ. 30,000 వసూలు చేశారని ఆయన చేసిన వ్యాఖ్యలు వారిని తీవ్ర మనోవేదనకు గురిచేసాయని, ఈ ఆరోపణలు పూర్తి అవాస్తవం,ఆధారరహితం మరియు కమిషనర్ కి, ప్రభుత్వానికి,అలాగే 2020 బ్యాచ్ ఎస్సైల ప్రతిష్టకు భంగం కలిగించే దురుద్దేశంతో కూడినవని తెలిపారు.శిక్షణ కాలానికి సంబంధించిన అంశం ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉందని తెలిపారు.రాచాల యుగంధర్ గౌడ్ అధికారులను,సిబ్బందిని బ్లాక్‌మెయిల్ చేస్తూ,వేధిస్తున్నారని, ఎస్ఐల విధులకు భంగం కలిగిస్తూ ఆఫీసు కార్యకలాపాలను స్తంభింపజేయడానికి ఆయన నిరంతరశీ ప్రయత్నిస్తున్నాడని 2020 బ్యాచ్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు అన్నారు. 11/11/2026 రోజున అబిడ్స్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు దాఖలు చేసినట్లు వారు తెలిపారు.

చిన్నారులకు రోడ్డు భద్రతపై అవగాహన

'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో ట్రాఫిక్ నిబంధనలపై సూచనలు

మోడీ టయోటాలో కార్యక్రమం.. పాల్గొన్న ఏసీపీ జి. శంకర్ రాజు





బోయిన్ పల్లి, నవంబర్ 11 (ప్రజా జ్యోతి): చిన్నారుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' (సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోండి) కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ కమిషనర్ బి. సుమతి ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీసీపీ ట్రాఫిక్-1 కె. రాహుల్ రెడ్డి ఐపీఎస్ పర్యవేక్షణలో తిరుమలగిరి ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ జి. శంకర్ రాజు ఆధ్వర్యంలో విక్రమ్‌పురి సికింద్రాబాద్‌లోని మోడీ టయోటా సంస్థలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా ఏసీపీ చిన్నారులతో మాట్లాడి రోడ్డు భద్రత ప్రాముఖ్యతను వివరించారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్, కార్లలో సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, జీబ్రా క్రాసింగ్ వద్దే రోడ్డు దాటడం, ఫుట్‌పాత్‌లను వినియోగించుకోవడం వంటి నియమాలపై అవగాహన కల్పించారు.అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం, ట్రిపుల్ రైడింగ్ వల్ల జరిగే ప్రమాదాలను వివరించారు. చిన్ననాటి నుంచే రోడ్డు భద్రతా నియమాలను అలవర్చుకోవాలని, కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మోడీ టయోటా సీఈఓ వి.వి.కె. రంగాచార్యులు, వైస్ ప్రెసిడెంట్ జె. సుధీర్ రెడ్డి, కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజర్ వై. అనురాధ, జనరల్ మేనేజర్ నందీశ్వర్, ఫైనాన్స్ విభాగానికి చెందిన టి. విజయ్ కుమార్ పాల్గొన్నారు. చిన్నారుల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేలా ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన కార్యక్రమాన్ని మోడీ టయోటా యాజమాన్యం అభినందించింది.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత.. సురక్షితంగా ప్రయాణించి క్షేమంగా గమ్యస్థానానికి చేరుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

బాపూజీ నగర్‌లో ?49.8 లక్షలతో సిమెంటు రోడ్ల నిర్మాణ పనులు



ఉప్పల్, నవంబర్ 11,(ప్రజాజ్యోతి): హెచ్ఎంటి నగర్ డివిజన్ పరిధిలోని బాపూజీ నగర్ కాలనీ రోడ్ నంబర్ 1, 2లలో ?49.8 లక్షల వ్యయం తో నూతనంగా నిర్మిస్తున్న సిమెంటు రోడ్ల నిర్మాణ పనులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ కాలనీవాసులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా రోడ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, నాణ్యతతో పనులు పూర్తి చేయాలని సూచించడం జరిగింది. నూతన సిమెంటు రోడ్ల నిర్మాణంతో బాపూజీ నగర్ కాలనీవాసులు సాయిజెన్ శేఖర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో బాపూజీ నగర్ సరస్వతి నగర్ కాలనీ అధ్యక్షులు వనం జయరాజ్, ప్రధాన కార్యదర్శి నరసింగరావు, యాదగిరిరెడ్డి, బాల్‌రెడ్డి, ఆంజనేయులు మక్కాల్, కట్ట బుచ్చన్న గౌడ్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ షేక్ యాసిర్ మరియు మిత్ర జాన్ బునియన్ కు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎక్సెన్స్ 2026 అవార్డు ప్రధానం



హైదరాబాద్, నవంబర్ 11 (ప్రజా జ్యోతి) : విద్యార్థులలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ ఆశయాలు విద్య ప్రాముఖ్యులు, జాతీయ సమైక్యత, లోగికవాదం, విద్యాపరమైన పురోగతి పెంపొదించేలా విద్యార్థులు కృషి చేయాలని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఇటికల పురుషోత్తం అన్నారు. బుధవారం భారతరత్న మొదటి భారత దేశ విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి ని జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. దేశంలో ఆధునిక విద్యావ్యవస్థకు ఐఐటి, యూనివర్సిటీ గ్రాండ్స్ కమిషన్ఖ+జ, ఈఐసిటిఈ, ూా×జుజు వంటి ప్రముఖ విద్యాసంస్థల స్థాపనకు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ గారి బలమైన పునాదులు వేశారని వివరించారు. తెలంగాణ మేధావులు ఫోరం అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ జాతీయ విద్యా దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరినీ ఎంపిక చేసామని గత 25 సంవత్సరాలుగా నిర్విరామంగా, నిరంతరం విద్యార్థుల సంక్షేమ అభివృద్ధికి విద్యాపరంగా చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డులను ఎంపిక చేసామని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ అడ్మిషన్స్ జాన్స్ డైరెక్టర్ డాక్టర్ అక్తర్ అలీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి నాణ్యమైన సమానమైన విద్యను అందించడం అక్షరాస్యతను పెంపొందించడం మరియు విద్యా వ్యవస్థను బలోపితం చేయడం ఈరోజు ప్రధాన ఉద్దేశం అని వివరించారు.
డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డీన్ మరియు డైరెక్టర్ యు జి సి ప్రొఫెసర్ షకీలా కన్నం మాట్లాడుతూ దేశ యువత విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేనివిధంగా మనదేశంలోనే అత్యుత్తమ విద్యా వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని విద్యాపరంగా మనం ఎదిగినప్పుడే దేశం అన్ని రంగాలలో ముందుంటుందని ఆకర్షించారు. ఈ సందర్భంగా లెర్నర్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపకుడు మరియు కార్యదర్శి డాక్టర్ షేక్ యాసర్ ఐమాన్ మరియు సెయింట్ పాల్స్ హై స్కూల్ గాంధీనగర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ మిత్ర జాన్ బునియన్లకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎక్సెంట్ అవార్డు 2026 ను ముఖ్యఅతిథి ప్రొఫెసర్ శ్రీరామ వెంకటేష్ శాలువా, జ్ఞాపిక, పూలమాల మరియు ప్రశంసాపత్రంతో ఘనంగా సన్మానించి అవార్డును ప్రధానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాల కళాశాల లెక్చరర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు డాక్టర్ షేక్ యాసర్ కు మరియు మిత్రాజాన్ బునియన్ కు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ మేధాలాపురం కోఆర్డినేటర్లు శ్రీ జి. వేణుగోపాల్, శ్రీ బిచ్చుకారి సూర్య, శ్రీమతి. మీగడ స్వప్న రాజేష్ , కే సందీప్ తదితరులు పాల్గొన్నారు.

యాసిర్, మిత్ర జాన్ బునియన్‌కు మౌలానా ఆజాద్ ఎక్సలెన్స్ అవార్డులు



హైదరాబాద్, నవంబర్ 11 (ప్రజా జ్యోతి) : జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ప్రముఖ విద్యావేత్తలు డా.షేక్ యాసిర్ ఐమాన్, మిత్ర జాన్ బునియన్‌లకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎక్సలెన్స్ అవార్డు-2026 ప్రదానం చేశారు. తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఉపాధ్యక్షులు ప్రొ.ఇటికల పురుషోత్తం ముఖ్య అతిథిగా పాల్గొని అవార్డులను అందజేశారు. తెలంగాణ మేధావుల ఫోరం అధ్యక్షుడు డా.రాజనారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ 25 ఏళ్లుగా విద్యారంగంలో వారు చేస్తున్న సేవలను గుర్తించి అవార్డులకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓయూ అడిషనల్ డైరెక్టర్ డా.అక్తర్ అలీ, డా.బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రొ.షకీలా కన్నం, ప్రొ.శ్రీరామ వెంకటేష్, జి.వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య, మీగడ స్వప్న రాజేష్, కే.సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలను కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ చంద్రకళ

వీధి వ్యాపారులకు పిఎం సవనిధి పథకంపై అవగాహన

శంషాబాద్ జోనల్ కమిషనర్ కె.చంద్రకళ అధ్యక్షతన సమావేశం 12 మంది వ్యాపారులకు సన్మానం



రాజేంద్రనగర్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి) మహిళలను కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా పని చేస్తుందని శంషాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ చంద్రకళ పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శంషాబాద్ జోన్ పరిధిలోని వీధి వ్యాపారులకు ప్రధానమంత్రి స్వనిధి పథకంపై అవగాహన కల్పించేందుకు ఈరోజు శంషాబాద్ జోనల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శంషాబాద్ జోన్ జోనల్ కమిషనర్ కుమారి కె.చంద్రకళ ముఖ్య అతిథిగా హాజరై వీధి వ్యాపారులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆశయం మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడం లక్ష్యానికి అనుగుణంగా తెలంగాణ మెప్మా ద్వారా మహిళా వీధి వ్యాపారులను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు, పిఎం స్వానిధి పథకం ద్వారా వీధి వ్యాపారులకు బ్యాంకు రుణాలు అందించి స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శంషాబాద్ జోన్ పరిధిలోని మూడు సర్కిళ్లకు చెందిన డిప్యూటీ కమిషనర్లు ఒక్కో సర్కిల్ నుంచి నలుగురు చొప్పున మొత్తం 12 మంది వీధి వ్యాపారులను సన్మానించారు. అనంతరం జోనల్ కమిషనర్ మాట్లాడుతూ వీధి వ్యాపారులు పిఎం స్వానిధి పథకాన్ని సద్వినియోగం చేసుకొని బ్యాంకుల ద్వారా రుణాలు పొందాలని సూచించారు. తీసుకున్న రుణాలను తమ స్వయం ఉపాధి మరియు వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. రుణాలను నిర్ణీత గడువులోగా క్రమం తప్పకుండా తిరిగి చెల్లించి బ్యాంకులలో మంచి క్రెడిట్ చరిత్ర ఏర్పరచుకోవాలని, తద్వారా భవిష్యత్తులో మరిన్ని రుణాలు పొందే అవకాశం కల్పించుకోవాలన్నారు.అదేవిధంగా వీధి వ్యాపారులు తమ వ్యాపార ప్రదేశాల వద్ద తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని, రోడ్లపై చెత్త వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. స్వచ్ఛమైన, పరిశుభ్రమైన శంషాబాద్ జోన్ నిర్మాణానికి అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిబట్ల డిప్యూటీ కమిషనర్ బి.సత్యనారాయణ రెడ్డి, జల్‌పల్లి డిప్యూటీ కమిషనర్ బి.వెంకట్రామ్, శంషాబాద్ డిప్యూటీ కమిషనర్ బి.సుమన్ రావు, ప్రాజెక్ట్ డైరెక్టర్లు రాజశేఖర్ మరియు అశ్విని ఇండియన్ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, కో-ఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్లు, టిఎఫ్ఎల్ లు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

జానకి నగర్ చోరీ కేసు ఛేదన.. అల్వాల్ పోలీసులకు కాలనీవాసుల అభినందనలు



అల్వాల్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి) అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జానకి నగర్‌లో నవంబర్ 1వ తేదీన జరిగిన ఇంటి దొంగతనం కేసును విజయవంతంగా ఛేదించి, నిందితులను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన పోలీసు అధికారులను కాలనీవాసులు ఘనంగా సన్మానించారు.ఈ దొంగతనం ఘటనలో ఇంటి యజమాని జి. నరసింహమూర్తికి చెందిన సుమారు 29.2 తులాల బంగారు ఆభరణాలు, 27 తులాల వెండి వస్తువులు అపహరణకు గురయ్యాయి. ఈ కేసును సవాలుగా స్వీకరించిన అల్వాల్ పోలీసులు ప్రత్యేక దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించి పట్టుకోవడంలో కృషి చేశారు.కేసు ఛేదనలో పోలీసుల అంకితభావం, సమయస్ఫూర్తి, కృషిని అభినందిస్తూ బాధితుడు జి. నరసింహమూర్తితో పాటు కాలనీకి చెందిన శ్రీనివాస్, కార్తీక్, సూర్య, అమర్ తదితరులు మంగళవారం అల్వాల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సీఐ ప్రశాంత్, డీఐ ప్రవీణ్ కుమార్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, దొంగతనం కేసును ఛేదించడంలో పోలీసులు చూపిన చొరవ, బాధ్యతాయుతమైన పనితీరు ప్రశంసనీయమని కొనియాడారు. ప్రజల భద్రత కోసం పోలీసులు అందిస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా సంఘాలకు మెరుగైన సేవలే లక్ష్యం!

లోకోస్‌తో ప్రభుత్వ పథకాలు, ప్రయోజనాలపై అవగాహన

వివోఏలకు శిక్షణలో జిల్లా డీపీఎం ఐబీ యాదయ్య



చేవెళ్ల నవంబర్ 11(ప్రజా జ్యోతి): మహిళా సంఘాల బలోపేతం, సభ్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యంగా వివోఏలు పనిచేయాలని జిల్లా డీపీఎం ఐబీ యాదయ్య సూచించారు. బుధవారం చేవెళ్ల మండల సమాఖ్య కార్యాలయంలో మండలంలోని వివోఏలకు లోకోస్‌పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ.. మహిళా సంఘాల కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు లోకోస్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు, వాటి ద్వారా మహిళలకు అందే ఆర్థిక ప్రయోజనాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడంలో వివోఏల పాత్ర కీలకమని పేర్కొన్నారు. లోకోస్‌పై పూర్తి అవగాహన పెంపొందించుకుని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ మహిళా సంఘాలకు మెరుగైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీఎంలు శ్రీనివాస్, నరసింహులు, సీసీలు, అకౌంటెంట్, ఆపరేటర్, మండలంలోని వివోఏలు పాల్గొన్నారు.

గతం గతహా కాకుండా గతం ఎప్పుడూ మనకు కొత్తదనాన్ని పరిచయం చేస్తూ రేపటి తరానికి మార్గదర్శకం మరియు పునర్నిర్మాణ



కావి స్తుంది అట్లాగే కొన్ని పండగలకి కుల మత భాష అడ్డుగోడలు గా ఉండవు. అన్ని కులాలు మతాలు వివిధ రకాల భాషలు మాట్లాడేవారు చేసుకునె పండుగలు ప్రత్యేకతను సంతరించుకుంటాయి. మన దేశ ఔన్నత్వానికి అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయులు జయంతుల పేరుతో వారు చేసిన సేవలను గుర్తు చేస్తారు వాటిలో ఒకటి బాలల దినోత్సవం మన దేశ మొట్టమొదటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ గారికి పిల్లలంటే అమితమైన ప్రేమ తన పుట్టినరోజును ఆయన జీవించి ఉన్నప్పుడు పిల్లలతో కలిసి పుట్టినరోజు వేడుకలు జరుపుకునే వారు, నెహ్రు గారు దేశ స్వాతంత్రం కోసం తనకున్న సమస్థాన్ని పణంగా పెట్టి ఎన్నో కష్టాల్ని భరించాడు జైల్లో ఉన్నప్పుడే భార్య కమల భాయి మరణించింది. స్వతంత్ర సమూపార్జన కోసం జైల్లో ఉన్నప్పుడే ఆయన ప్రపంచ చరిత్ర డిస్కవరీ ఆఫ్ ఇండియా లాంటి ప్రత్యేక గ్రంథాన్ని రాశారు దేశం కోసం ఎలాంటి త్యాగానికైనా వినకాడలేదు.. 1964 నవంబర్ నెహ్రూ గారు మరణించిన తర్వాత ఆయనపై ఉన్న గౌరవం పిల్లల పట్ల అమితమయిన ప్రేమ కు గుర్తు గా ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదీన బాలల దినోత్సవం జరుపుకోవడం ప్రారంభించారు. ఈ రోజున పిల్లలకు వారి హక్కుల గురించి అవగాహన కల్పించడానికి పిల్లల సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించి వారికి మెరుగైన ఆరోగ్య సదుపాయాలు మరియు విద్యను అందించాలని ఈ బాలల దినోత్సవం ముఖ్య ఉద్దేశం.మాజీ అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెనడి పిల్లలే దేశ భవిష్యత్తు అనేవారు పిల్లల అభివృద్ధి విద్య ఆరోగ్యం మరియు సంక్షేమంపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది బాలల దినోత్సవం రోజున ప్రతి పాఠశాలలో పిల్లల కొరకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు అందులో భాగంగా డిబేట్స్ చిత్ర లేఖనం వేషధారణ గాన పోటీలో నృత్య పోటీలు వ్యాసరచన పోటీలు వక్తృత్వ పోటీలు క్విజ్ పోటీలు ముగ్గుల పోటీలు జ్ఞాపకశక్తి పోటీలు కవిత రచన పోటీలు ఇలా పలు విభాగాలలో పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులను ప్రధానంచేస్తారు. మిఠాయిలను పంచిపెడతారు ఆ రోజు పిల్లలంతా ఎంతో ఉత్సాహంగా ఆనందంగా ఉల్లాసంగా గడుపుతారు శ్రీమతి ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు తన తండ్రికి పిల్లల పట్ల ఉన్న అమోఘమైన ప్రేమకు గుర్తుగా ఉమ్మడి తెలంగాణ రాష్ట్రంలో 1966 జూన్ 23వ తేదీన నగరం నడిబొడ్డ న పబ్లిగా ర్లెన్స్ నందు ప్రత్యేకంగా 16 సంవత్సరాల పిల్లలకు తన తండ్రి పేరున జవహర్ బాలభవన్ ను ప్రారంభించారు. పిల్లలు ఆడుతూ పడుతూ లలిత కళల పట్ల శిక్షణ తీసుకొనుట కు ఏర్పాటు చేసినారు..కావున బాలలందరు సంతోషంగా సద్వినియోగ పరుచుకుంటున్నారు కొమ్ము వరలక్ష్మి

నేడే ఎమ్మెల్యే రాక

కేశంపేట 11 నవంబర్ ప్రజా జ్యోతి కేశంపేట మండల పరిధిలోని గ్రామాలలో షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ గురువారం పర్యటించనున్నారు అదేవిధంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టున్నారు లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ నూతన రేషన్ డీలర్ షాపులు ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవం అండర్ గ్రౌండ్ డ్రైనేజీలకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు ఈ కార్యక్రమానికి అధికారులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా గ్రామాల సర్పంచులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనుమగాల రమేష్ కోరారు

శంషాబాద్ జోన్‌లో మొబైల్ ఎస్ఎచ్ఈ టాయిలెట్, స్వీపింగ్ మెషీన్ ప్రారంభం

శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ చేతుల మీదుగా ప్రారంభోత్సవం





రాజేంద్రనగర్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి) శంషాబాద్ జోన్ జిహెచ్ఎంసి పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడం, అధికారిక కార్యక్రమాల్లో మహిళలకు అవసరమైన పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా బుధవారం శంషాబాద్ జోనల్ కార్యాలయం వద్ద జోనల్ కమిషనర్ గారు మొబైల్ ఎస్ఎచ్ఈ టాయిలెట్‌ను మరియు ఆదిబట్ల సర్కిల్-15కు కేటాయించిన స్వీపింగ్ మెషీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మొబైల్ ఎస్ఎచ్ఈ టాయిలెట్‌ను శంషాబాద్ జోన్ జిహెచ్ఎంసి పరిధిలో నిర్వహించే అధికారిక కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రత్యేక సమావేశాలు మరియు ఇతర ప్రజా కార్యక్రమాల సమయంలో మహిళలకు సురక్షితమైన, పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన టాయిలెట్ సదుపాయాలు అందించేందుకు వినియోగించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కార్యక్రమాలు నిర్వహించే ప్రదేశాల్లో మహిళలకు ప్రత్యేక పారిశుద్ధ్య సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఈ మొబైల్ ఎస్ఎచ్ఈ టాయిలెట్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి పరిధిలో పారిశుద్ధ్య సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆధునిక యంత్రాలను వినియోగంలోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. మొబైల్ ఎస్ఎచ్ఈ టాయిలెట్ ద్వారా అధికారిక కార్యక్రమాలకు హాజరయ్యే మహిళలకు మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, స్వీపింగ్ మెషీన్ ద్వారా ఆదిబట్ల సర్కిల్-15 పరిధిలో రోడ్ల శుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పారిశుద్ధ్య నిర్వహణలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి చీఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ డి.కిష్టప్ప, డిప్యూటీ కమిషనర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు అసిస్టెంట్ ఇంజినీర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

మంచినీటి, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలి

వాటర్ వర్క్స్ ఎండీని కోరిన మందుముల పరమేశ్వర్‌రెడ్డి





ఉప్పల్, నవంబర్ 11(ప్రజాజ్యోతి): ఉప్పల్ నియోజకవర్గంలో నెలకొన్న మంచినీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ ఎండీ అశోక్‌రెడ్డి ని ఆయన కలిసి నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి, మురుగునీటి సమస్యలను వివరించారు.చాలా ప్రాంతాల్లో మంచినీటి సరఫరాలో ఇబ్బందులు, డ్రైనేజీ వ్యవస్థలో సమస్యల కారణంగా ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతు న్నారని ఆయన ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ముఖ్యంగా సమస్యలు పునరావృతం కాకుండా అవసరమైన ప్రాంతాల్లో కొత్త పైపులైన్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గంలో వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను సైతం త్వరితగతిన పూర్తి చేయాలని మందుముల పరమేశ్వర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదలకు అవసరమైన చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు పెద్ది రాజు సందీప్ కుమార్,రఫిక్,జలీల్ పాషా, భాస్కర్ ,గంగా పుత్ర, భాస్కర్,షాగా శ్రీధర్, జంగైయ,మతీన్,,యాదగిరి రెడ్డి,రామబ్రహ్మం,జంగా రెడ్డి, రాహుల్, చెంచుల్, వెంకటేశ్వరరావు, జ్ఞానేశ్వర్. వినోద్, తదితరులు పాల్గొన్నారు

అర్హులు ఓటు హక్కు కోల్పోవద్దు!

ఎస్ఐఆర్, ఎఎస్‌డీడీ జాబితాలపై అధికారుల సమీక్ష

55,609 మంది వివరాల పరిశీలనకు ఆదేశాలు

వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

అర్హుల గుర్తింపునకు క్షేత్రస్థాయిలో సర్వే



చేవెళ్ల, నవంబరు 11(ప్రజా జ్యోతి): ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రభుదాస్, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ బి.కృష్ణయ్య సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతోపాటు జాబితాలోని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. చేవెళ్ల నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్), ఎఎస్‌డీడీ జాబితా, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు (ఫారం-18) అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. చేవెళ్ల డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రభుదాస్, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ బి.కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఓటరు జాబితా సవరణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. నియోజకవర్గ పరిధిలో 55,609 మంది ఎఎస్‌డీడీ జాబితాలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. వీరి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తించాలని సూచించారు.

మండలాల వారీగా వివరాలు

నవాబుపేటలో 6,489, శంకర్‌పల్లిలో 7,628, శంకర్‌పల్లి మున్సిపాలిటీలో 5,853, మొయినాబాద్‌లో 5,390, మొయినాబాద్ మున్సిపాలిటీలో 8,161, పూడూరులో 9,534, చేవెళ్లలో 6,035, చేవెళ్ల మున్సిపాలిటీలో 6,519 మంది ఎఎస్‌డీడీ జాబితాలో ఉన్నట్లు వివరించారు.

ఇంటింటి సర్వే చేపట్టాలి

గతంలో నిర్వహించిన ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటరు జాబితా నుంచి తొలగించిన వారి వివరాలను మరోసారి పరిశీలించాలని అధికారులు సూచించారు. అర్హులైన వారు ఓటు హక్కు కోల్పోకుండా ఇంటింటి సర్వే ద్వారా వివరాలు సేకరించాలన్నారు. వలస వెళ్లిన వారి వివరాలను అనెక్సర్-బి (నాట్ షిఫ్టెడ్), అనెక్సర్-సి (షిఫ్టెడ్)లో నమోదు చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తి చేసి నివేదికలు అందించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియను నవంబరు 21, 2026లోగా పూర్తి చేయాలని సూచించారు.

పట్టభద్రుల నమోదుపై ప్రచారం

మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదుపైనా సమీక్షించారు. డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని అధికారులు తెలిపారు. ఈ విషయంపై అర్హులందరికీ సమాచారం చేరేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు విస్తృత ప్రచారం చేపట్టాలని కోరారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు, ఇతర వివరాల్లో మార్పులు, సవరణలు అవసరమైన వారు సంబంధిత బీఎల్ఓలు, ఏఈఆర్ఓలు లేదా ఈఆర్ఓలను సంప్రదించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన సందేహాల నివృత్తికి టోల్‌ఫ్రీ నంబరు 1950ను సంప్రదించవచ్చని తెలిపారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

దేశానికి విశిష్ట సేవలందించిన 70 మంది సైనిక సిబ్బంది, రక్షణ శాస్త్రవేత్తలను సత్కరించిన చిన్న జీయర్ స్వామి

హాజరైన ఆర్ఎస్ఎస్ సీనియర్ నేత భయ్యాజీ జోషి

శంషాబాద్ మండలం ముచ్చింతల్ లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో యతీంద్ర సప్తతి నాలుగో రోజున ఘన సత్కారం





రాజేంద్రనగర్, నవంబర్ 11 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో యతీంద్ర సప్తతి ఉత్సవాల్లో నాలుగో రోజున దేశానికి విశిష్ట సేవలందించిన 70 మంది సైనిక సిబ్బంది, రక్షణ శాస్త్రవేత్తలను శ్రీ చిన్న జీయర్ స్వామి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ సీనియర్ నేత భయ్యాజీ జోషి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

సత్కారం పొందిన వారిలో ఆపరేషన్ సిందూర్ సమయంలో వీరమరణం పొందిన ఆరుగురు సైనికుల కుటుంబ సభ్యులతో పాటు, ఆ ఆపరేషన్‌లో పాల్గొన్న సిబ్బంది కూడా ఉన్నారు.

సత్కృతులలో ప్రముఖులు:

గౌరవ కెప్టెన్ యోగేంద్ర సింగ్ యాదవ్, పీవీసీ (రిటైర్డ్) కార్గిల్ యుద్ధ వీరుడు, భారతదేశ అత్యున్నత శౌర్య పురస్కారమైన పరమ వీర చక్రను అందుకున్న అతి పిన్న వయస్కుడు. గ్రూప్ కెప్టెన్ కె.నచికేత (రిటైర్డ్) పాకిస్థాన్‌కు చిక్కి, తీవ్రమైన మానసిక, శారీరక హింసను ఎదుర్కొంటూ కూడా ఎలాంటి రహస్యాలను వెల్లడించని వైమానిక దళ పైలట్.

సుమారు 25 మంది రక్షణ శాస్త్రవేత్తలు – అగ్ని, బ్రహ్మోస్ వంటి క్షిపణి కార్యక్రమాలకు తోడ్పడినవారు.

ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ


దేశానికి అంకితభావంతో, నిబద్ధతతో సేవ చేసిన భారతదేశ వీర పుత్రులను, శాస్త్రవేత్తలను సత్కరించడం తనకు గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. మతాలు, కులాల పరంగా ఎంతటి వైవిధ్యం ఉన్నా, భారతదేశ చరిత్ర అంతటా ఒకే దేశంగా ఐక్యంగా నిలిచిందని పేర్కొన్నారు. నాటి సోవియట్ యూనియన్ వంటి ధనిక, సైనికంగా బలమైన దేశాలు ముక్కలైపోయినా, “మీ వారిని ఆరాధించండి, అందరినీ గౌరవించండి” అని బోధించిన భగవద్రామానుజుల వంటి సాధువుల బోధనల వల్ల భారతదేశం బలపడి నిలిచిందని చెప్పారు.భారతదేశం ఎప్పుడూ ఇతరులపై ఆధిపత్యం చేయడానికి ప్రయత్నించలేదని, శాంతియుతంగా జీవించాలని కోరుకుంటుందని, అయితే ఇతరుల దుష్ట పన్నాగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆపరేషన్ సిందూర్ భారతదేశ శక్తికి, సంకల్పానికి ఒక ఉదాహరణ అని అన్నారు. వెయ్యి సంవత్సరాలకు పైగా గతంలో భగవద్రామానుజులు అణగారిన వర్గాలకు ఆలయ ద్వారాలు తెరిచి, గతంలో వారికి నిరాకరించిన మంత్రాన్ని ప్రసాదించి, సమానత్వాన్ని ఆచరణలో చూపారని గుర్తు చేశారు.

బీఆర్ఎస్ నేతల ఆత్మీయ కలయిక.. ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, మల్లారెడ్డికి దీపావళి శుభాకాంక్షలు



అల్వాల్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి) దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి మల్లారెడ్డి కు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సీనియర్ నేతలు హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా నేతల మధ్య ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ పండుగ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, కొండ సురేష్, లక్ష్మణ్ రాజు, బొంపల్లి మల్లేష్, వంటాల శ్రీను తదితరులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి మల్లారెడ్డికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకలు పార్టీ నాయకుల మధ్య ఉన్న ఐక్యత, స్నేహభావం, ఆత్మీయ అనుబంధానికి నిదర్శనంగా నిలిచాయి. ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు కలగాలని నాయకులు ఆకాంక్షించారు. అలాగే నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడాలనే ఆకాంక్ష వెల్లడి



హైదరాబాద్ (ప్రజాజ్యోతి) భారత మాజీ టెస్ట్ వికెట్ కీపర్, బ్యాటర్ కె.ఎస్. భరత్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జాతీయ క్రికెట్ జట్టు తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడాలనే తన ఆకాంక్షను వెల్లడించారు. 33 ఏళ్ల భరత్, భారత క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అనంతరం తన కెరీర్‌లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తూ అబుదాబి టి10 టోర్నమెంట్‌లో ఏమిరేట్స్ ఈగిల్స్ తరఫున ఆడుతున్నారు. 2027 ఫిబ్రవరిలో మూడేళ్ల కూలింగ్-ఆఫ్ వ్యవధి పూర్తయిన తర్వాత యూఏఈ తరఫున ఆడేందుకు అర్హత సాధించే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భారత క్రికెట్ నియంత్రణ వ్యవస్థ నుంచి వైదొలిగిన తర్వాత భరత్ అమెరికా, వెస్టిండీస్ సహా పలు దేశాల్లో క్రికెట్ ఆడే అవకాశాలను పరిశీలిస్తున్నారు. అదే సమయంలో దుబాయ్‌లో తన శిక్షణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకున్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఇంకా తన ప్రతిభను నిరూపించుకోవాల్సి ఉందని భావిస్తున్న ఆయన, తన కెరీర్ తదుపరి దశకు యూఏఈ ఒక ఆసక్తికరమైన వేదికగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో యూఏఈ జెర్సీ ధరించి ఆడే అవకాశం ఉందా అని ప్రశ్నించగా, భరత్ తన ఉద్దేశాన్ని స్పష్టంగా వెల్లడించారు.

వీధి వ్యాపారులకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా

రాజేంద్రప్రసాద్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలార్‌దేవ్‌పల్లి ప్రైడ్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా పీఎం స్వానిధి మహోత్సవ్

ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజేంద్రప్రసాద్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





రాజేంద్రనగర్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి) వీధి వ్యాపారులకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రాజేంద్రనగర్ జోన్, అత్తాపూర్ సర్కిల్ ఆధ్వర్యంలో మైలార్‌దేవ్‌పల్లి పరిధిలోని ప్రైడ్ ఫంక్షన్ హాల్‌లో పీఎం స్వానిధి మహోత్సవ్ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి హాజరయ్యారు. ప్రధాన మంత్రి స్ట్రీట్ వెండర్స్ ఆత్మనిర్భర్ నిధి పిఎం స్వానిధి పథకం ద్వారా వీధి వ్యాపారులకు అందుతున్న ఆర్థిక సహాయం, డిజిటల్ లావాదేవీలు మరియు వారి ఉపాధి అవకాశాల అభివృద్ధిని ప్రోత్సహించడం ఈ మహోత్సవ్ ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ వీధి వ్యాపారులు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిరు వ్యాపారులకు అండగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యమని, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు, వీధి వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

మెత్కుపల్లిలో జీఓ 111 ఉల్లంఘనల ఆరోపణలు

వార్తలు రాసినా మాకు భయం లేదు.. ముడుపులు అందరికీ ముట్టాయి అంటూ వ్యాఖ్యలు

అక్రమ నిర్మాణాలపై అధికారుల మౌనం ఎందుకు? విచారణ చేపట్టాలని స్థానికుల డిమాండ్





మొయినాబాద్: నవంబర్ 11 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మండల పరిధిలోని మెత్కుపల్లి గ్రామంలో జీఓ 111 నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. నిబంధనలను పక్కనపెట్టి కొందరు నిర్మాణాలు చేపడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

ఈ వ్యవహారంపై స్థానికంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాల గురించి ప్రశ్నించగా, నిర్మాణ యజమాని వద్ద పనిచేస్తున్న మురళి చేసినట్లు చెబుతున్న వ్యాఖ్యలు ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. “ఎన్ని వార్తలు రాసుకున్నా మాకు ఒరిగేది ఏమీ లేదు.. మా తరఫున అందరికీ ముడుపులు ముట్టాయి.. ఏం న్యూస్ రాసుకుంటారో రాసుకోండి” అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలు నిజమైతే అక్రమ నిర్మాణాల వెనుక ఎవరెవరి అండదండలు ఉన్నాయనే అనుమానాలకు తావిస్తోంది

అధికారుల పాత్రపై అనుమానాలు

జీఓ 111 పరిధిలో నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వ నిబంధనలు అమలవుతున్నాయా? లేదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు, వార్తలు వచ్చినప్పటికీ అధికారులు ఎందుకు స్పందించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ముడుపులు అందరికీ ముట్టాయంటూ చేసినట్లు ఆరోపిస్తున్న వ్యాఖ్యలపై కూడా సంబంధిత అధికారులు విచారణ జరపాల్సిన అవసరం ఉంది. సమగ్ర విచారణకు డిమాండ్ మెత్కుపల్లి గ్రామంలో జరుగుతున్న నిర్మాణాలపై రెవెన్యూ, మున్సిపల్, సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా? జీఓ 111 నిబంధనలు ఉల్లంఘించారా? అనే అంశాలపై పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతారా? లేక అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట లేకుండా పోతుందా? అనేది వేచి చూడాలి,

సర్దార్‌నగర్‌లో ఘనంగా బీజేపీ జెండా ఆవిష్కరణ

తెలంగాణ అభివృద్ధికి బీజేపీ అధికారంలోకి రావాలి: ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి





షాబాద్, నవంబర్ 11 (ప్రజాజ్యోతి): షాబాద్ మండల పరిధిలోని సర్దార్‌నగర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పేదల అభ్యున్నతి, తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధే భారతీయ జనతా పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతాయని, రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో బీజేపీ పార్టీని మరింత బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, ఎస్సీ మోర్చా అధ్యక్షులు జ్ఞానేశ్వర్, మండల అధ్యక్షులు మానయ్య, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేందర్, శ్రీధర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు బంధయ్య, కిరణ్, కమ్మరి కృష్ణ, సర్దార్‌నగర్ బూత్ అధ్యక్షులు నరేష్, రాజు, లింగాల మహేందర్, రాము, శేఖర్, నారాయణ, విష్ణు, మహేష్, సందీప్, తెలుగు విజయ్, అనంతం, గూడెం రమేష్, మురళీధర్ రెడ్డి, గణేష్, శ్రీను, రవి, సుమన్, సురేష్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ భరోసా -- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



అల్వాల్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి) పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఎంతో తోడ్పాటునందిస్తోందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ పథకం భరోసాగా నిలుస్తోందని పేర్కొన్నారు. బుధవారం మల్కాజిగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ డివిజన్లకు చెందిన 14 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు. ఇందులో మచ్చ బొల్లారం డివిజన్‌కు చెందిన ఐదుగురికి రూ.18 వేల నుంచి రూ.60 వేల వరకు, అల్వాల్ డివిజన్‌కు చెందిన ముగ్గురికి రూ.22,500 నుంచి రూ.60 వేల వరకు, వెంకటాపురం డివిజన్‌కు చెందిన ఆరుగురికి రూ.18 వేల నుంచి రూ.60 వేల వరకు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్య కారణాలతో వైద్య చికిత్సలు చేయించుకునేందుకు ఇబ్బందులు పడుతున్న ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయం అందేలా తన వంతు కృషి కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం పొందాలనుకునే అర్హులైన వారు అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జేపీసీ సురేందర్ రెడ్డి, జేపీసీ వెంకన్న, అనిల్ కిషోర్ గౌడ్, డోలీ, రమేష్, శ్రీధర్ గౌడ్, సురేష్, సాజిద్, అర్జున్, శరణగిరి ప్రేమ్, సంపత్, అనంత్, వీణ, మొహసిన్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగండ్లలో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

పాల్గొన్న కొమిరిశెట్టి సాయిబాబా



శేరిలింగంపల్లి,నవంబర్ 11 (ప్రజాజ్యోతి): నల్లగండ్ల, అపర్ణ గ్రాండే క్లబ్ హౌస్, ఎంపీహెచ్ హాల్ లో బుధవారం, నవంబర్ 11వ తేదీన శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. అందరి సంక్షేమం,ఆరోగ్యం, ఐశ్వర్యం కోసం శ్రీ అయ్యప్ప స్వామి ఆశీర్వాదం కోరుతూ ఈ దివ్య పడిపూజను నిర్వహించారు. ఉదయం 10:00 గంటల నుండి పడిపూజ ప్రారంభం కాగా,మధ్యాహ్నం 1:00 గంట నుండి భిక్ష – అన్నదానం జరిగింది.ఈ కార్యక్రమానికి అన్నదాన ప్రభువుగా జి.ఆదిశేష రెడ్డి,పూజా ఉపయకర్తగా ఎం.గంగాధర్,గురు స్వామిగా పాపినేని శ్రీకాంత్ వ్యవహరించారు.

కన్నె స్వాములుగా,మాణికంఠ అభిరామ్ కవిదిదేవి,రాధా కృష్ణ కవిదిదేవి,కె.వి కృష్ణ రావు, కె ప్రసన్న కుమార్ పాల్గొన్నారు. కో-ఆర్డినేటర్లుగా వాసు స్వామి,జ్ఞానేశ్వర్ వ్యవహరించారు. ఈ పడిపూజలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా,పాల్గొని, స్వాములకు పూలమాలలు వేసి,అభిషేకంలో పాల్గొని, హారతి ఇచ్చి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం స్వాములు ఆయనను శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ.. అయ్యప్ప స్వాముల సేవ చేసుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని, మహా పాదయాత్ర చేస్తున్న స్వాములందరూ నిర్విఘ్నంగా యాత్ర పూర్తి చేసుకుని, స్వామి అనుగ్రహం పొందాలని ఆకాంక్షించారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు,స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ఆజాద్ వేసిన పునాదులు చిరస్మరణీయం

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి





వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 11 (ప్రజా జ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడిగా, దేశ తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ చరస్మరణీయమని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతిని పురస్కరించుకుని బుధవారం జాతీయ విద్యా దినోత్సవాన్ని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దీపక్ తివారి, అదనపు కలెక్టర్ వెంకటాచారితో కలిసి ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. మౌలానా అబుల్ కలాం ఆజాద్ అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ తదితర భాషల్లో విశేష ప్రావీణ్యం సంపాదించారని తెలిపారు. హిందూ, ముస్లిం ఐక్యతను కాంక్షిస్తూ ‘అల్ బలాగ్’ పత్రికను ప్రారంభించి జాతీయవాదిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఖిలాఫత్ ఉద్యమం ద్వారా బ్రిటిష్ వ్యతిరేక భావాలను ప్రజల్లో పెంపొందించి, అన్ని వర్గాల ప్రజలు స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వాములయ్యేలా కీలక పాత్ర పోషించారని వివరించారు. దేశ తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రిగా 11 ఏళ్ల పాటు సేవలందించిన ఆజాద్.. భారత విద్యా వ్యవస్థకు బలమైన పునాదులు వేశారని కొనియాడారు. విద్య లేకుండా దేశం అభివృద్ధి చెందలేదని, విద్యను స్వాతంత్ర్యానికి మరో రూపంగా భావించిన ఆయన ఆశయాలు నేటికీ మార్గదర్శకమని అన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా 1992లో మరణానంతరం భారతరత్న పురస్కారం లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, జెడ్పీ సీఈఓ సుధీర్, మైనారిటీ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గంగపుత్ర చైతన్య సమితి సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు తవిడబోయిన గిరిబాబు



ఉప్పల్,నవంబర్ 11, (ప్రజాజ్యోతి): రవీంద్ర భారతిలో గంగపుత్ర చైతన్య సమితి ఆధ్వర్యంలో ఆచార్య సందిరీ బాలయ్య 115వ జన్మదిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న తవిడబోయిన గిరిబాబు రామంతపూర్(కంటెస్టెడ్ కార్పొరేటర్), ప్రభుత్వ సలహాదారులు మాజీ పీసీసీ అధ్యక్షులు వి. హనుమంతరావు, ఎక్స్ -ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, గంగపుత్ర తెప్పోత్సవ అధ్యక్షులు ముల్క మహేందర్ బాబు, బిసి కమిషన్ మాజీ చైర్మన్ వకలాభరణం కృష్ణమోహన్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రామన్నపేట మాజీ ఎంపీపీ పూస బాలకిషన్, గంగపుత్ర ముఖ్య నాయకులు గంగపుత్ర సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్

అనర్హులకు మంజూరు చేస్తే విజిలెన్స్ కేసులు

పారదర్శకంగా పింఛన్ల మంజూరు ప్రక్రియ చేపట్టాలి

భూగర్భ జలాల పెంపునకు నీటి సంరక్షణ పనులు చేపట్టాలి

కలెక్టర్ దీపక్ తివారీ





వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 11 (ప్రజాజ్యోతి): అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు మంజూరు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ ఆదేశించారు. పింఛన్ల మంజూరు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. అనర్హులకు పింఛన్లు మంజూరు చేసినట్లు తేలితే సంబంధిత అధికారులపై విజిలెన్స్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చేయూత పింఛన్ల మంజూరు ప్రక్రియ, వివిజి రామ్ జీ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పింఛన్ల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హతలను నిర్ధారించాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పింఛన్ల దరఖాస్తుల పరిశీలనలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వికలత్వంపై ఏవైనా అనుమానాలు ఉంటే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి దరఖాస్తును సమగ్రంగా పునఃపరిశీలించి, పూర్తి విశ్వసనీయతతో నివేదికలు సమర్పించాలని తెలిపారు. అర్హతల నిర్ధారణ, పింఛన్ల మంజూరు ప్రక్రియలో పొరపాట్లు జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

భూగర్భ జలాల పెంపునకు ప్రాధాన్యత గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్యను పరిష్కరించడంతో పాటు భూగర్భ జలమట్టాన్ని పెంచేందుకు వివిజి రామ్ జీ పథకం కింద నీటి సంరక్షణ పనులను విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. నీటి కుంటల నిర్మాణం, బోర్‌వెల్ రీచార్జ్, ఇంకుడు గుంతల ఏర్పాటు వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వర్షపు నీటిని వృథా కాకుండా సంరక్షించడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించేందుకు కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి, జడ్పీ సీఈఓ, ఇన్‌చార్జి డీఆర్డీఓ సుధీర్, అదనపు డీఆర్డీఓ నర్సింలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాచుపల్లి శివాలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన బిక్ష ప్రారంభం

మొదటి రోజు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్

కుత్బుల్లాపూర్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి) అయ్యప్ప స్వాముల సేవే లక్ష్యంగా బాచుపల్లి శివాలయం ప్రాంగణంలోని అయ్యప్ప స్వామి సన్నిధానంలో మొదటి రోజు అన్నదాన బిక్ష కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. మాజీ సర్పంచ్ ఆగం పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సన్నిధానంలో అయ్యప్ప స్వాములకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ అన్నదాన బిక్షను ప్రారంభించి అయ్యప్ప స్వాములకు స్వయంగా భోజనం వడ్డించారు.అయ్యప్ప దీక్ష కొనసాగించే కాలమంతా ప్రతిరోజూ స్వాములకు మధ్యాహ్న బిక్ష అందించాలనే సంకల్పంతో ఆగం పాండు ముదిరాజ్ ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తూ, అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములకు సన్నిధానంలో ఆశ్రయం కల్పిస్తూ, వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారు. ఆగం పాండు ముదిరాజ్ చేస్తున్న ఈ సేవలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.తండ్రి బాటలో తనయుడు..తండ్రి అడుగుజాడల్లో తనయుడు అన్నట్లుగా ఆగం పాండు ముదిరాజ్ కుమారుడు ఆగం కిరణ్ కుమార్ ఈ ఏడాది తొలిసారిగా అయ్యప్ప మాలధారణ చేసి కన్యాస్వామిగా దీక్షను ప్రారంభించారు. భక్తి, సేవాభావంతో కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వాముల సేవలో భాగస్వాములు కావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అయ్యప్ప స్వాముల దీక్షా కాలమంతా ఈ సన్నిధానంలో అన్నదాన బిక్ష కార్యక్రమం కొనసాగనుండటంతో స్వాములు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



భూ రీసర్వేను పారదర్శకంగా పూర్తి చేయాలి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలి

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



శేరిలింగంపల్లి,నవంబర్ 11 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా,ఖచ్చితత్వంతో నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన పేదలకు కేటాయించిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బుధవారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి,జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, సర్వే శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో భూ రీసర్వే పురోగతిపై సమీక్షించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, సాంకేతిక అంశాలు,రైతుల అభిప్రాయాలు, సర్వే సిబ్బంది ఇబ్బందులపై చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో మొత్తం 10,954 రెవెన్యూ గ్రామాలు ఉండగా, మొదటి దశలో హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాల్లో ఒక్కో జిల్లాకు 70 గ్రామాల చొప్పున మొత్తం 2,720 గ్రామాల్లో రీసర్వే చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటివరకు 1,000 గ్రామాల్లో సర్వే పనులు ప్రారంభం కాగా, 416 గ్రామాల్లో ప్రక్రియ పూర్తయిందన్నారు. మిగిలిన గ్రామాల్లో పనులను వేగవంతం చేసి నిర్ణీత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.భూ రీసర్వే సమయంలో పాత రెవెన్యూ రికార్డులు, పహాణీలు, సెత్వార్, టిప్పన్, ఎఫ్ఎంబీ, గ్రామ నక్షాలు,సర్వే నంబర్లు, భూముల విస్తీర్ణం తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ భూముల హద్దులను ఖచ్చితంగా గుర్తించాలని,సేకరించిన వివరాలను డిజిటల్ రూపంలో భద్రపరచాలని తెలిపారు. భూ యజమానులకు నోటీసులు జారీ చేయడంతో పాటు వారి అభ్యంతరాలు, సూచనలను స్వీకరించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని పేర్కొన్నారు. అవసరమైనప్పుడు పాత రికార్డులు, భూ పత్రాలను పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని, అప్పీళ్లను కూడా నిర్ణీత గడువులో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రీసర్వే ప్రయోజనాలపై రైతులు,భూ యజమానులకు గ్రామసభలు, రైతు సమావేశాల ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు. సర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రతి భూ కమతానికి ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించి, వివరాలను భూ భారతి పోర్టల్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. తద్వారా భవిష్యత్తులో భూ వివాదాలు తగ్గడంతో పాటు భూ యజమానులకు స్పష్టమైన హక్కులు కల్పించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఆటంకాలు వద్దు...ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన పేదలకు కేటాయించిన స్థలాల విషయంలో ఎవరూ అనవసరమైన అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ లబ్ధిదారులకు ఇబ్బందులు కలిగించకుండా అధికారులు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. భూ రీసర్వే సమయంలో ఇందిరమ్మ ఇళ్ల స్థలాలకు సంబంధించిన వివరాలను రెవెన్యూ రికార్డులతో సరిపోల్చుకోవాలని తెలిపారు.ఏవైనా సమస్యలు తలెత్తితే నిబంధనల ప్రకారం పరిష్కరించి, లబ్ధిదారులకు కేటాయించిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలు సజావుగా జరిగేలా రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అర్హులైన పేదలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. చంద్రారెడ్డి, ఆర్డీవోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

తుమ్మిడి కుంట చెరువును పరంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





శేరిలింగంపల్లి, నవంబర్ 11 (ప్రజాజ్యోతి): మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానామెట్ లో గల తమ్మిడికుంట చెరువు ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున, ప్రభుత్వ శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,రాజ్య సభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి,అనిల్ యాదవ్,చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,ఎంపీ రఘువీర్ రెడ్డి,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్,ఎమ్మెల్యే లు మల్ రెడ్డి రంగారెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి,నవీన్ యాదవ్,తోట లక్ష్మీ కాంత రావు,హైడ్రా కమిషనర్ రంగనాథ్, కలెక్టర్ నారాయణ రెడ్డి,సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి, సీఎంసి కమిషనర్ సృజన, చైర్మన్ లు గద్వాల్ విజయలక్ష్మి,ఫహీం కురేషి,బండి రమేష్,రఘునాథ్ యాదవ్,ఇతర ప్రజాప్రతినిధులు ,తాజా మాజీ కార్పొరేటర్ల తో కలిసి పాల్గొన్న పిఏసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ.

ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... తమ్మిడి కుంట చెరువు ప్రారంభోత్సవం కార్యక్రమానికి విచ్చేసిన అపర భగీరథుడు,నిత్య శ్రామికుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్వాగతం,సుస్వాగతం తెలియచేస్తున్నాను అని,నా తరుపున , శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.తమ్మిడి కుంట చెరువు దశ దిశ మారినది అని,చెరువు ఆక్రమణలను తొలగించి చెరువును పూర్వ వైభవానికి తెచ్చేలా చర్యలు తీసుకోవడం గొప్ప విషయం అని,చెరువు పరిధిలో జరిగిన కబ్జాలు, నిర్మాణాలను తొలగించి పూర్తి స్థాయిలో రక్షణ చర్యలు చేపట్టడం జరిగినది అని, కుంచించుకుపోయిన చెరువు విస్తీర్ణాన్ని కాపాడి, నాలాల పునరుద్ధరణ,సుందరీకరణ పనులను పూర్తి చేసుకొని నేటితో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం చాలా గొప్ప శుభసూచకం అని ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం జరుగుతుంది అని చెరువు ను అన్ని హంగులతో అభివృద్ధి చేసి సుందర శోభిత వనం గా తీర్చిదిద్దడం జరిగినది అని నేడు ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని,ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలలో జీవితాంతం వెలుగులు నింపిన వారిమి అవుతామని,ఆరోగ్య శేరిలింగంపల్లి ధ్యేయం గా పనిచేస్తున్నామని, చెరువుల సంరక్షణ మనందరి సామాజిక బాధ్యత అని,అందరూ చెరువుల పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.నా స్వంత నిధులతో చెరువులను సుందరీకరణ చేయడం జరిగినది అని గంగారం పటేల్ చెరువుల్లో గుర్రపు డెక్క తొలగించడం జరిగినది అని, అదేవిదంగా గంగారం చెరువు,పటేల్ చెరువుతో పాటు శేరిలింగంపల్లి లోని 64 చెరువుల అభివృద్ధి, సుందరీకరణ కు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని పిఏసి చైర్మన్ గాంధీ కోరడం జరిగినది. మనం ప్రజలకు మంచి ఆరోగ్యం ను ,ప్రశాంత వాతావరణము ను అందించాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.చెరువులు, నాళాల కబ్జాల ను తొలగించే సమయంలో నాడు హైడ్రా పైన వ్యతిరేకత ప్రదర్శిస్తే నేడు చెరువు సుందరీకరణ అభివృద్ధి చేసిన తర్వాత అదే హైడ్రా గొప్పతనం ను ప్రశంసిస్తూ ప్రజలు కొనియాడుతున్నారు.హైడ్రా పని తనం కు నిదర్శనం అని, హైడ్రా సేవలు అమోఘం అని ,కమిషనర్ రంగనాథ్ ని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.హైడ్రా ఆధ్వర్యంలో సుందరీకరించబడిన తమ్మిడికుంట చెరువు రాత్రివేళ విద్యుత్ కాంతులు, పచ్చటి ఉద్యానవనాలు,వాకింగ్ ట్రాక్‌లతో నగరవాసులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. చెరువుల కబ్జాలకు చెక్ పెడుతూ, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందిస్తున్న ప్రజా ప్రభుత్వ పాలనకు ఇదే నిదర్శనం!ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాలనీలవాసులు, మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం..!

విద్యుత్ స్తంభం నేలకొరిగిన పట్టించుకోరు

షాక్ తగిలి మృతి చెందిన మేకపోతు

ప్రాణాలు పోతేనే పట్టించుకుంటారా

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై ఆందోళన





పెద్దేముల్,తాండూరు నవంబర్ 11 ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం గిర్మాపూర్ గ్రామ శివారులోని ఓ పొలంలో 11 కె.వి విద్యుత్ సరఫరా చేసే స్తంభాలు నేలకొరిగిన విద్యుత్ సరఫరా లో మాత్రం మార్పు జరగలేదు. ఆ పంట పొలాల్లోకి రైతులెవరు వెళ్లకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పినట్లయింది. బుధవారం రోజు మేత కోసం వెళ్ళిన ఓ మూగ జీవి విద్యుత్ షాక్ కు గురై మృతి చెందింది. ఎంతో కష్టపడి జీవనోపాధి కోసం పెంచుకున్న మేక పొట్టేలు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందడంతో తాను సుమారు రూ 20వేల వరకు నష్టపోయానని ఆ గ్రామానికి చెందిన హరిజన్ అంజిలప్ప అనే వ్యక్తి ఆందోళన వ్యక్తం చేశారు. నేలకొరిగిన విద్యుత్ స్తంభం సుమారు మూడు మాసాలుగా అలాగే ఉందని చెప్పారు. నేలకొరిగిన విద్యుత్ స్తంభానికి కరెంటు సరఫరా కూడా నిరంతరాయంగా కొనసాగుతున్నట్లు గుర్తు చేశారు . ఇట్టి విషయం మూగ జీవి మృతి చెందడంతోనే బయటపడినట్లు వివరించారు. విద్యుత్ శాఖ అధికారులు ఇలాగే నిర్లక్ష్యం వహిస్తే మనుషుల ప్రాణాలు కూడా గాల్లో కలిసి పోతాయని ఆవేదన వ్యక్తపరిచారు.

నవాంధ్ర సొసైటీ అధ్వర్యంలో వడ్ల కొనుగోలు ప్రారంభం

దళారులను నమ్మి మోసపోవద్దు సొసైటీ ద్వారానే ధాన్యం విక్రయించాలి

సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్



బషీరాబాద్ నవంబర్ 11 ప్రజా జ్యోతి వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని మైల్వార్ గ్రామంలో నవాంధ్ర సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు మండల కేంద్రంలోని రైస్ మిల్ గోధంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకరప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు ప్రభుత్వము సన్న వడ్లకు బోనస్ అందిస్తున్నందున రైతులు నేరుగా ధాన్యాన్ని విక్రయించుకోవచ్చని తెలిపారు రైతులు ఈ అవకాశాన్ని స ద్వినియోగం చేసుకోవాలని కోరారు. త్వరలో రైస్ మిల్లును కూడా ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ వెంకటయ్య అజయ్ ప్రసాద్ డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి నర్సింలు హనుమంత్ రెడ్డి బాలకృష్ణ షేక్ ఫయాజ్ రమేష్ రాజశేఖర్ బందెప్ప నర్సింలు సతీష్ రియాజ్ అంజిలప్ప తుకారం రైతులు తదితరులు పాల్గొన్నారు.

మల్టీ పర్పస్ సెంటర్‌ను ప్రారంభించిన చేవెళ్ళ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎ పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్





దోమ నవంబర్ 11 (ప్రజాజ్యోతి) : వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మోత్కూర్ గేట్ వద్ద చెంచులకు రూ.60 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన మల్టీ పర్పస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారితో కలిసి పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎసైఆర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన మల్టీ పర్పస్ సెంటర్‌ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ధరించిన భక్తులు



కుల్కచర్ల మండలం నవంబర్ 11 (ప్రజా జ్యోతి) కుల్కచర్ల మండల కేంద్రంలో గురు స్వాములు ఈశ్వరయ్య కుమార్ సతీష్ స్వామి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం పాశీబండ శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అయ్యప్ప మాల గావించారు ఈ సందర్భంగా గురు స్వామి మాట్లాడుతూ వ్యక్తిలోనే చెడును దూరం చేసేందుకే సద్గుణాలు పెంపొందించుకోవడానికి అయ్యప్ప మాల మండల దీక్ష ఎంతో ఉపయుతంగా నిలుస్తుందని తెలిపారు

ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు తప్పనిసరి

భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలు ఎంతో అవసరం

సర్పంచ్ పోనమోని శ్రీశైలం యాదవ్ డీఎల్పీవో సతీష్, ఎంపీడీవో అపర్ణతో కలిసి పరిశీలన



షాబాద్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి) వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని డీఎల్పీవో సతీష్, ఎంపీడీవో అపర్ణ సూచించారు. షాబాద్ మండల పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను గ్రామ సర్పంచ్ పోనమోని శ్రీశైలం యాదవ్ తో కలిసి బుధవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వర్షపు నీరు వృథాగా పోకుండా ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటి యజమాని ఇంకుడు గుంత నిర్మించుకోవడం ద్వారా భూగర్భ జలమట్టం పెరగడంతో పాటు భవిష్యత్తులో నీటి ఎద్దడి సమస్యను తగ్గించవచ్చని తెలిపారు. గ్రామాల్లో నీటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ప్రోత్సహించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు నీటి వనరుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో నాసరయ్య, పంచాయతీ కార్యదర్శి యాదయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింహులు, గ్రామస్తులు తదితరులున్నారు.

అర్హులైన ఓటర్లకు మరో అవకాశం.. ఈ నెల 21 వరకు పేర్ల నమోదు

షాబాద్ మండలంలో 9,534 మంది ఓటర్లు ఏఎస్‌డీ జాబితాలో గుర్తింపు

షాబాద్ తాసిల్దార్ ఎండి అన్వర్



షాబాద్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి) షాబాద్ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా షాబాద్ మండల పరిధిలో 9,534 మంది ఓటర్లను ఏఎస్‌డీ (గైర్హాజరు, ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన, మరణించిన) జాబితాలో గుర్తించినట్లు షాబాద్ తహసీల్దార్ అన్వర్ తెలిపారు. అయితే ఈ జాబితాలో పేర్లు ఉన్నప్పటికీ, వాస్తవంగా ఓటు హక్కుకు అర్హత కలిగి ఉండి వివిధ కారణాలతో ఓటరు జాబితాలో పేరు నమోదు కాని వారికి అధికారులు మరో అవకాశం కల్పించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ఓటు హక్కుకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏఎస్‌డీ జాబితాలో పేరు ఉన్నప్పటికీ తాము జీవించి ఉండి, అదే ప్రాంతంలో నివసిస్తున్నట్లయితే సంబంధిత వివరాలు, అవసరమైన ఆధారాలతో పాటు ప్రకటన పత్రాన్ని సమర్పించాలని తెలిపారు.అర్హులైన వారు ఈ నెల 21వ తేదీలోపు సంబంధిత బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) లేదా స్థానిక ఎన్నికల అధికారులను సంప్రదించి తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా ఓటరు జాబితాలో పేరు లేకుండా ఉండకూడదనే లక్ష్యంతో ఈ అవకాశం కల్పించినట్లు తెలిపారు. కాబట్టి అర్హులైన ప్రతి ఒక్కరూ గడువులోగా దరఖాస్తు చేసుకుని తమ ఓటు హక్కును పొందాలని తహసీల్దార్ అన్వర్ విజ్ఞప్తి చేశారు.

బాక్సింగ్ ఫెడరేషన్ ఇండియా కో- చైర్మన్ గా సి బాబురావు





ఉప్పల్ నవంబర్ 11 ప్రజా జ్యోతి పిర్జాదిగూడ కు చెందిన సి బాబురావు ను బాక్సింగ్ ఫెడరేషన్ అఫ్ ఇండియా కో చైర్మన్ గా ఎక్జుకేషన్ ఆఫ్ ద ఫైనాన్స్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఉప్పల్ సి బాబురావు మిత్ర బృందం ఆయనను కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు

తాండూరులో గబ్బర్ సింగ్ టాక్స్..!

అంతు చిక్కని ప్రశ్నగా మిగిలిందా

అమలులో ఉందా అనే దానిపై గుసగుసలు



తాండూరు నవంబర్ 11 ప్రజా జ్యోతి :- గత సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రస్తుత ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఎక్కడికి వెళ్లినా పదేపదే తాండూర్ లో కొనసాగుతున్న గబ్బర్ సింగ్ టాక్స్ ను అంతమొందిస్తాం అని ఘాటైన విమర్శలు చేశారు. అప్పట్లో గబ్బర్ సింగ్ టాక్స్ అమల్లో ఉందా..! లేక అమలు చేస్తున్నారా అనే దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందితే ఇక తాండూర్లో గబ్బర్ సింగ్ ట్యాక్స్ అమలు చేయమని చెప్పారు. ఏమిటి ఆ గబ్బర్ సింగ్ టాక్స్ అనేది అంతుచిక్కని ప్రశ్నగానే మిగిలిందా..? లేక ఆపివేశారా...! అనే దానిపై పలువురు చర్చించుకుంటున్నారు. ఓవైపు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలా సంక్షేమ పథకాలపై జోరుగా ప్రచారం చేస్తూనే గబ్బర్ సింగ్ ట్యాక్సీను తెరపైకి తీసుకొచ్చారు. ఈ గబ్బర్ సింగ్ ట్యాక్స్ అధికారికమా లేక అనాధికారిక మా అనేది తేలలేకపోయింది. గబ్బర్ సింగ్ ట్యాక్స్ అనే దానిని ఏ విధంగా అమలు చేశారు. ఇప్పుడేమైనా మార్పులు వచ్చాయా లేక అప్పట్లో చెప్పిన దానికి భిన్నంగా గబ్బర్ సింగ్ టాక్స్ అమలు చేస్తున్నారా అనేది కోటి ప్రశ్నగానే మిగిలిపోయింది.

స్కిల్ బేస్డ్ విద్యా విధానం రావాలి.

ఉప్పల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయకుమార్



ఉప్పల్,నవంబర్ 11, (ప్రజాజ్యోతి): ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్‌లో సామాజిక శాస్త్రాల విభాగం ఆధ్వర్యం లో భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశ విద్యా వ్యవస్థ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్య ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని, విద్య ద్వారానే సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, దేశాభివృద్ధి సాధ్యమవుతాయని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు.అనంతరం వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ సత్యనారాయణ అసోసియేట్ ప్రొఫెసర్ జి. తిరుపతయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్,పొలిటికల్ సైన్స్ పి.వి.ఎస్. విజయ కుమార్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యారంగానికి చేసిన సేవలను, ఆయన ఆశయాలను వివరించారు.అలాగే చరిత్ర విభాగం గెస్ట్ ఫ్యాకల్టీ డా.పోతరాజు వెంకటేశ్వర్లు, అధ్యాపకులు ఎస్. శ్రావతి, అనూష ఈ కార్యక్రమంలో పాల్గొని జాతీయ విద్యా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు విద్యను ఆయుధంగా చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

ట్రాఫిక్ సీఐని కలిసిన కాంగ్రెస్ నేతలు



చేవెళ్ల నవంబర్ 11(ప్రజాజ్యోతి): ఇటీవల చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాఘవేందర్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు చాన్ పాషా, మైనారిటీ మున్సిపల్ అధ్యక్షుడు అజీమ్, ప్రవీణ్ తదితరులు సీఐని కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ రాఘవేందర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ రాఘవేందర్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నియంత్రణకు ప్రజలంతా సహకరించాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రతకు సంబంధించి సహకారం అందిస్తామని నాయకులు పేర్కొన్నారు.

నిజాంపేట్ సర్కిల్ డంపింగ్ యార్డ్ మరియు స్వచ్ఛ ఆటో యూనియన్ కార్మికుల సమస్యలపై వినతిపత్రం



కుత్బుల్లాపూర్ నవంబర్ 11(ప్రజా జ్యోతి) నిజాంపేట్ సర్కిల్ డంపింగ్ యార్డ్ మరియు స్వచ్ఛ ఆటో యూనియన్ కార్మికులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్మికుల సమస్యలను సావధానంగా విన్న కొలన్ హన్మంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజేందర్, గణేష్, మోహన్ గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న హెచ్ఎంటీ ఉద్యోగుల బకాయిలు విడుదల చేయాలి: కూన



కుత్బుల్లాపూర్ నవంబర్ 11(ప్రజా జ్యోతి) హెచ్.ఎం.టీ సంస్థలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు గత పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పీఎఫ్, గ్రాట్యుటీ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రిటైర్డ్ ఉద్యోగులు ఈరోజు హైదరాబాద్‌లోని హెచ్ఎంటీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్ఎంటీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు,కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై ఉద్యోగులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన పీఎఫ్, గ్రాట్యుటీ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక బిజెపి నాయకుడు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోదీ దృష్టికి తీసుకెళ్లి, పార్లమెంట్‌లో ప్రస్తావించి ఉద్యోగులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా హెచ్ఎంటీకి చెందిన భూములు అన్యాక్రాంతమవుతూ, కబ్జాలకు గురవుతున్నాయని, సంస్థ ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత హెచ్ఎంటీ యాజమాన్యంపై ఉందని గుర్తు చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో హెచ్ఎంటీ రిటైర్డ్ ఉద్యోగుల జేఏసీ సభ్యులు జీవి నారాయణ రెడ్డి, రాములు,మధు కృష్ణ, రవీందర్ , యాదగిరి, కుమార స్వామి, మహేందర్, మాల్యాద్రి మరియు ఇతర ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

తనకు న్యాయం జరిగే వరకు వదిలి పెట్టేది లేదు..!

జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆశ్రయించిన భారతి రెడ్డి

నేడు భూమి సర్వే చేసే అవకాశం





తాండూరు నవంబర్ 11 ప్రజా జ్యోతి :- తాండూర్ పట్టణ శివారులోని సర్వేనెంబర్ 3/ఆ లో ఉన్న 610 గజాల స్థలాన్ని ఓ వ్యక్తి ఆక్రమించుకున్నాడని ఆరోపిస్తున్న భారతి రెడ్డి నేరుగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, ఎస్పీ స్నేహమేహ్రాను ఆశ్రయించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో తాను అధికారికంగానే రెండు ప్లాట్లు కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. ఇట్టి ప్లాట్లకు సంబందించి హద్దులు గుర్తించేలా ప్రహరీ గా సిమెంట్ కడ్డీలు వేయడం జరిగిందన్నారు. ఇట్టి ప్లాట్ స్థలాన్ని తాండూరు పట్టణానికి చెందిన ఓ ప్రముఖ రాజకీయ నాయకుడు హద్దులుగా వేసిన సిమెంట్ కడ్డీలను తొలగించి తన ప్లాట్ల స్థలాన్ని ఆక్రమించుకొని తనకు అన్యాయం చేసే విధంగా చేస్తున్నాడని ఉన్నతాధికారులను ఆశ్రయించినట్లు చెప్పారు. ఇట్టి విషయంపై సీరియస్గా తీసుకున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ లు జిల్లా సర్వే అధికారులతో పాటు ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో నేడు భూమి సర్వే చేసేందుకు అధికారులు రానున్నట్లు చెప్పారు. సర్వే అనంతరం తనకు చెందిన 610 గజాల స్థలం విషయంలో న్యాయం జరుగుతుందని ఆమె చెప్పారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక

నాచారంలో నవంబర్ 13న కన్స్యూమర్ గ్రీవెన్స్ సమావేశం

ఉప్పల్,నవంబర్11 (ప్రజాజ్యోతి): విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 13వ తేదీన (శుక్రవారం) నాచారంలో కన్స్యూమర్ గ్రీవెన్స్ రిడ్రెసల్ ఫోరం (సి జి ఆర్ ఎఫ్) సమావేశం నిర్వహించనున్నారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నాచారం 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఎదురుగా ఉన్న ఇండస్ట్రియల్ ఏరియా బిల్డింగ్‌లో ఈ సమావేశం జరగనుంది.ఈ సమావేశానికి సి జి ఆర్ ఎఫ్ చైర్‌పర్సన్‌తో పాటు మెంబర్ టెక్నికల్, మెంబర్ ఫైనాన్స్, మెంబర్ కన్స్యూమర్ అఫైర్స్ హాజరుకానున్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న విద్యుత్ సమస్యలు, విద్యుత్ బిల్లుల్లో హెచ్చుతగ్గులు తదితర అంశాలపై వినియోగదారులు ఫిర్యాదులు సమర్పించి పరిష్కారం పొందవచ్చని అధికారులు తెలిపారు.విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉప్పల్ మినీ శిల్పారామం లో స్టేట్ హ్యాండ్లూమ్ ఎక్స్పో

అలరించిన భరతనాట్యం



ఉప్పల్,నవంబర్ 11, (ప్రజాజ్యోతి): ఉప్పల్ మినీ శిల్పారామం లో స్టేట్ హ్యాండ్లూమ్ ఎక్స్పో సందర్భంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా బుధవారం రాధికా రాణి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. శ్రీ గణేశా శరణం, పుష్పాంజలి, నోటుస్వరం, అలరిపు, అదిగో అల్లదిగో,వెంకటాచలానిలయం, కామాక్షి స్తోత్రం, నటేశ కౌతం, అష్టలక్ష్మి స్తోత్రం, గరుడ గమన , మంగళం అంశాలను కళాకారులూ కన్విక, మీనాక్షి, తన్వి, భావన,ఉహిక, అమూల్య, కౌశిక, జాగృతి, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్ నవంబర్ 11(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు... దీపావళి పండుగ పర్వదిన సందర్భంగా పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అదే విధంగా పలు శుభ కార్యక్రమాల్లో, అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాలల్లో పాల్గొనాలని పలువు ఆహ్వానించారు..

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com